BIBLE Nestam

Disciples of JESUS

prasaMgi

Telugu English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

Table of Contents

adhyaayamu 1 3
adhyaayamu 2 7
adhyaayamu 3 13
adhyaayamu 4 18
adhyaayamu 5 22
adhyaayamu 6 27
adhyaayamu 7 31
adhyaayamu 8 37
adhyaayamu 9 42
adhyaayamu 10 47
adhyaayamu 11 51
adhyaayamu 12 54

BIBLE Nestam

Disciples of JESUS

prasaMgi

adhyaayamu 1

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 1:1 దావీదు కుమారుడును యెరూషలేములో రాజునై యుండిన ప్రసంగి పలికిన మాటలు.

prasaMgi 1:1 daaveedu kumaaruDunu yerooshalaemulO raajunai yuMDina prasaMgi palikina maaTalu.

ప్రసంగి 1:2 వ్యర్థము వ్యర్థమని ప్రసంగి చెప్పుచున్నాడు, వ్యర్థము వ్యర్థము సమస్తము వ్యర్థమే.

prasaMgi 1:2 vyarthamu vyarthamani prasaMgi cheppuchunnaaDu, vyarthamu vyarthamu samastamu vyarthamae.

ప్రసంగి 1:3 సూర్యునిక్రింద నరులు పడుచుండు పాటు అంతటివలన వారికి కలుగుచున్న లాభమేమి?

prasaMgi 1:3 sooryunikriMda narulu paDuchuMDu paaTu aMtaTivalana vaariki kaluguchunna laabhamaemi?

ప్రసంగి 1:4 తరము వెంబడి తరము గతించిపోవుచున్నది; భూమి యొకటే యెల్లప్పుడును నిలుచునది.

prasaMgi 1:4 taramu veMbaDi taramu gatiMchipOvuchunnadi; bhoomi yokaTae yellappuDunu niluchunadi.

ప్రసంగి 1:5 సూర్యుడుదయించును, సూర్యుడు అస్తమించును, తానుదయించు స్థలము మరల చేరుటకు త్వరపడును.

prasaMgi 1:5 sooryuDudayiMchunu, sooryuDu astamiMchunu, taanudayiMchu sthalamu marala chaeruTaku tvarapaDunu.

ప్రసంగి 1:6 గాలి దక్షిణమునకు పోయి ఉత్తరమునకు తిరుగును; ఇట్లు మరల మరల తిరుగుచు తన సంచారమార్గమున తిరిగి వచ్చును.

prasaMgi 1:6 gaali dakshiNamunaku pOyi uttaramunaku tirugunu; iTlu marala marala tiruguchu tana saMchaaramaargamuna tirigi vachchunu.

ప్రసంగి 1:7 నదులన్నియు సముద్రములో పడును, అయితే సముద్రము నిండుటలేదు; నదులు ఎక్కడనుండి పారివచ్చునో అక్కడికే అవి ఎప్పుడును మరలిపోవును

prasaMgi 1:7 nadulanniyu samudramulO paDunu, ayitae samudramu niMDuTalaedu; nadulu ekkaDanuMDi paarivachchunO akkaDikae avi eppuDunu maralipOvunu

ప్రసంగి 1:8 ఎడతెరిపిలేకుండ సమస్తము జరుగుచున్నది; మనుష్యులు దాని వివరింపజాలరు; చూచుటచేత కన్ను తృప్తి పొందకున్నది, వినుటచేత చెవికి తృప్తి కలుగుటలేదు.

prasaMgi 1:8 eDateripilaekuMDa samastamu jaruguchunnadi; manushyulu daani vivariMpajaalaru; choochuTachaeta kannu tRpti poMdakunnadi, vinuTachaeta cheviki tRpti kaluguTalaedu.

ప్రసంగి 1:9 మునుపు ఉండినదే ఇక ఉండబోవునది; మునుపు జరిగినదే ఇక జరుగబోవునది; సూర్యుని క్రింద నూతనమైనదేదియు లేదు.

prasaMgi 1:9 munupu uMDinadae ika uMDabOvunadi; munupu jariginadae ika jarugabOvunadi; sooryuni kriMda nootanamainadaediyu laedu.

ప్రసంగి 1:10 ఇది నూతనమైనదని యొకదానిగూర్చి యొకడు చెప్పును; అదియును మనకు ముందుండిన తరములలో ఉండినదే.

prasaMgi 1:10 idi nootanamainadani yokadaanigoorchi yokaDu cheppunu; adiyunu manaku muMduMDina taramulalO uMDinadae.

ప్రసంగి 1:11 పూర్వులు జ్ఞాపకమునకు రారు; పుట్టబోవువారి జ్ఞాపకము ఆ తరువాత నుండబోవువారికి కలుగదు.

prasaMgi 1:11 poorvulu j~naapakamunaku raaru; puTTabOvuvaari j~naapakamu aa taruvaata nuMDabOvuvaariki kalugadu.

ప్రసంగి 1:12 ప్రసంగినైన నేను యెరూషలేమునందు ఇశ్రాయేలీయులమీద రాజునై యుంటిని.

prasaMgi 1:12 prasaMginaina naenu yerooshalaemunaMdu iSraayaeleeyulameeda raajunai yuMTini.

ప్రసంగి 1:13 ఆకాశముక్రింద జరుగునది అంతటిని జ్ఞానముచేత విచారించి గ్రహించుటకై నా మనస్సు నిలిపితిని; వారు దీనిచేత అభ్యాసము నొందవలెనని దేవుడు మానవులకు ఏర్పాటుచేసిన ప్రయాసము బహు కఠినమైనది.

prasaMgi 1:13 aakaaSamukriMda jarugunadi aMtaTini j~naanamuchaeta vichaariMchi grahiMchuTakai naa manassu nilipitini; vaaru deenichaeta abhyaasamu noMdavalenani daevuDu maanavulaku aerpaaTuchaesina prayaasamu bahu kaThinamainadi.

ప్రసంగి 1:14 సూర్యునిక్రింద జరుగుచున్న క్రియలనన్నిటిని నేను చూచితిని; అవి అన్నియు వ్యర్థములే, అవి యొకడు గాలికై ప్రయాసపడినట్టున్నవి.

prasaMgi 1:14 sooryunikriMda jaruguchunna kriyalananniTini naenu choochitini; avi anniyu vyarthamulae, avi yokaDu gaalikai prayaasapaDinaTTunnavi.

ప్రసంగి 1:15 వంకరగానున్న దానిని చక్కపరచ శక్యముకాదు, లోపము గలది లెక్కకు రాదు.

prasaMgi 1:15 vaMkaragaanunna daanini chakkaparacha Sakyamukaadu, lOpamu galadi lekkaku raadu.

ప్రసంగి 1:16 యెరూషలేమునందు నాకు ముందున్న వారందరికంటెను నేను చాల ఎక్కువగా జ్ఞానము సంపాదించితిననియు, జ్ఞానమును విద్యను నేను పూర్ణముగా అభ్యసించితిననియు నా మనస్సులో నేననుకొంటిని.

prasaMgi 1:16 yerooshalaemunaMdu naaku muMdunna vaaraMdarikaMTenu naenu chaala ekkuvagaa j~naanamu saMpaadiMchitinaniyu, j~naanamunu vidyanu naenu poorNamugaa abhyasiMchitinaniyu naa manassulO naenanukoMTini.

ప్రసంగి 1:17 నా మనస్సు నిలిపి, జ్ఞానాభ్యాసమును వెఱ్ఱితనమును మతిహీనతను తెలిసికొనుటకు ప్రయత్నించితిని; అయితే ఇదియు గాలికై ప్రయాసపడుటయే అని తెలిసికొంటిని.

prasaMgi 1:17 naa manassu nilipi, j~naanaabhyaasamunu ve~r~ritanamunu matiheenatanu telisikonuTaku prayatniMchitini; ayitae idiyu gaalikai prayaasapaDuTayae ani telisikoMTini.

ప్రసంగి 1:18 విస్తారమైన జ్ఞానాభ్యాసముచేత విస్తారమైన దుఃఖము కలుగును; అధిక విద్య సంపాదించినవానికి అధిక శోకము కలుగును.

prasaMgi 1:18 vistaaramaina j~naanaabhyaasamuchaeta vistaaramaina du@hkhamu kalugunu; adhika vidya saMpaadiMchinavaaniki adhika SOkamu kalugunu.

BIBLE Nestam
Disciples of JESUS

prasaMgi

adhyaayamu 2

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 2:1 కానీ నిన్ను సంతోషముచేత శోధించి చూతును; నీవు మేలు ననుభవించి చూడుమని నేను నా హృదయముతో చెప్పుకొంటిని; అయితే అదియు వ్యర్థప్రయత్నమాయెను.

prasaMgi 2:1 kaanee ninnu saMtOshamuchaeta SOdhiMchi chootunu; neevu maelu nanubhaviMchi chooDumani naenu naa hRdayamutO cheppukoMTini; ayitae adiyu vyarthaprayatnamaayenu.

ప్రసంగి 2:2 నవ్వుతో నీవు వెఱ్ఱిదానవనియు, సంతోషముతో నీచేత కలుగునదేమియనియు నేవంటిని.

prasaMgi 2:2 navvutO neevu ve~r~ridaanavaniyu, saMtOshamutO neechaeta kalugunadaemiyaniyu naevaMTini.

ప్రసంగి 2:3 నా మనస్సు ఇంకను జ్ఞానము అనుసరించుచుండగా ఆకాశము క్రింద తాము బ్రదుకుకాలమంతయు మనుష్యులు ఏమి చేసి మేలు అనుభవింతురో చూడవలెనని తలచి, నా దేహమును ద్రాక్షారసముచేత సంతోషపరచుకొందుననియు, మతిహీనత యొక్క సంగతి అంతయు గ్రహింతుననియు నా మనస్సులో నేను యోచన చేసికొంటిని.

prasaMgi 2:3 naa manassu iMkanu j~naanamu anusariMchuchuMDagaa aakaaSamu kriMda taamu bradukukaalamaMtayu manushyulu aemi chaesi maelu anubhaviMturO chooDavalenani talachi, naa daehamunu draakshaarasamuchaeta saMtOshaparachukoMdunaniyu, matiheenata yokka saMgati aMtayu grahiMtunaniyu naa manassulO naenu yOchana chaesikoMTini.

ప్రసంగి 2:4 నేను గొప్ప పనులు చేయ బూనుకొంటిని, నాకొరకు ఇండ్లు కట్టించుకొంటిని, ద్రాక్షతోటలు నాటించుకొంటిని.

prasaMgi 2:4 naenu goppa panulu chaeya boonukoMTini, naakoraku iMDlu kaTTiMchukoMTini, draakshatOTalu naaTiMchukoMTini.

ప్రసంగి 2:5 నాకొరకు తోటలను శృంగార వనములను వేయించుకొని వాటిలో సకలవిధములైన ఫలవృక్షములను నాటించితిని.

prasaMgi 2:5 naakoraku tOTalanu SRMgaara vanamulanu vaeyiMchukoni vaaTilO sakalavidhamulaina phalavRkshamulanu naaTiMchitini.

ప్రసంగి 2:6 వృక్షముల నారుమళ్లకు నీరుపారుటకై నేను చెరువులు త్రవ్వించుకొంటిని.

prasaMgi 2:6 vRkshamula naarumaLlaku neerupaaruTakai naenu cheruvulu travviMchukoMTini.

ప్రసంగి 2:7 పనివారిని పని కత్తెలను సంపాదించుకొంటిని; నా యింట పుట్టిన దాసులు నాకుండిరి; యెరూషలేమునందు నాకు ముందుండిన వారందరికంటె ఎక్కువగా పసుల మందలును గొఱ్ఱ మేకల మందలును బహు విస్తారముగా సంపాదించుకొంటిని.

prasaMgi 2:7 panivaarini pani kattelanu saMpaadiMchukoMTini; naa yiMTa puTTina daasulu naakuMDiri; yerooshalaemunaMdu naaku muMduMDina vaaraMdarikaMTe ekkuvagaa pasula maMdalunu go~r~ra maekala maMdalunu bahu vistaaramugaa saMpaadiMchukoMTini.

ప్రసంగి 2:8 నాకొరకు నేను వెండి బంగారములను, రాజులు సంపాదించు సంపదను, ఆ యా దేశములలో దొరుకు సంపత్తును కూర్చుకొంటిని; నేను గాయకులను గాయకురాండ్రను మనుష్యులిచ్ఛయించు సంపదలను సంపాదించుకొని బహుమంది ఉపపత్నులను ఉంచుకొంటిని.

prasaMgi 2:8 naakoraku naenu veMDi baMgaaramulanu, raajulu saMpaadiMchu saMpadanu, aa yaa daeSamulalO doruku saMpattunu koorchukoMTini; naenu gaayakulanu gaayakuraaMDranu manushyulichChayiMchu saMpadalanu saMpaadiMchukoni bahumaMdi upapatnulanu uMchukoMTini.

ప్రసంగి 2:9 నాకు ముందు యెరూషలేమునందున్న వారందరికంటెను నేను ఘనుడనై అభివృద్ధి నొందితిని; నా జ్ఞానము నన్ను విడిచిపోలేదు.

prasaMgi 2:9 naaku muMdu yerooshalaemunaMdunna vaaraMdarikaMTenu naenu ghanuDanai abhivRddhi noMditini; naa j~naanamu nannu viDichipOlaedu.

ప్రసంగి 2:10 నా కన్నులు ఆశించిన వాటిలో దేనిని అవి చూడకుండ నేను అభ్యంతరము చేయలేదు; మరియు నా హృదయము నా పనులన్నిటినిబట్టి సంతోషింపగా సంతోషకరమైనదేదియు అనుభవించకుండ నేను నా హృదయమును నిర్బంధింపలేదు. ఇదే నా పనులన్నిటివలన నాకు దొరికిన భాగ్యము.

prasaMgi 2:10 naa kannulu aaSiMchina vaaTilO daenini avi chooDakuMDa naenu abhyaMtaramu chaeyalaedu; mariyu naa hRdayamu naa panulanniTinibaTTi saMtOshiMpagaa saMtOshakaramainadaediyu anubhaviMchakuMDa naenu naa hRdayamunu nirbaMdhiMpalaedu. idae naa panulanniTivalana naaku dorikina bhaagyamu.

ప్రసంగి 2:11 అప్పుడు నేను చేసిన పనులన్నియు, వాటికొరకై నేను పడిన ప్రయాసమంతయు నేను నిదానించి వివేచింపగా అవన్నియు వ్యర్థమైనవిగాను ఒకడు గాలికి ప్రయాసపడినట్టుగాను అగుపడెను, సూర్యుని క్రింద లాభకరమైనదేదియు లేనట్టు నాకు కనబడెను.

prasaMgi 2:11 appuDu naenu chaesina panulanniyu, vaaTikorakai naenu paDina prayaasamaMtayu naenu nidaaniMchi vivaechiMpagaa avanniyu vyarthamainavigaanu okaDu gaaliki prayaasapaDinaTTugaanu agupaDenu, sooryuni kriMda laabhakaramainadaediyu laenaTTu naaku kanabaDenu.

ప్రసంగి 2:12 రాజు తరువాత రాబోవువాడు, ఇదివరకు జరిగిన దాని విషయము సయితము ఏమి చేయునో అనుకొని, నేను జ్ఞానమును వెఱ్ఱితనమును మతిహీనతను పరిశీలించుటకై పూనుకొంటిని.

prasaMgi 2:12 raaju taruvaata raabOvuvaaDu, idivaraku jarigina daani vishayamu sayitamu aemi chaeyunO anukoni, naenu j~naanamunu ve~r~ritanamunu matiheenatanu pariSeeliMchuTakai poonukoMTini.

ప్రసంగి 2:13 అంతటఁ చీకటికంటె వెలుగు ఎంత ప్రయోజనకరమో బుద్ధిహీనతకంటె జ్ఞానము అంత ప్రయోజనకరమని నేను తెలిసికొంటిని.

prasaMgi 2:13 aMtaTa cheekaTikaMTe velugu eMta prayOjanakaramO buddhiheenatakaMTe j~naanamu aMta prayOjanakaramani naenu telisikoMTini.

ప్రసంగి 2:14 జ్ఞానికి కన్నులు తలలో నున్నవి, బుద్ధిహీనుడు చీకటియందు నడుచుచున్నాడు; అయినను అందరికిని ఒక్కటే గతి సంభవించునని నేను గ్రహించితిని.

prasaMgi 2:14 j~naaniki kannulu talalO nunnavi, buddhiheenuDu cheekaTiyaMdu naDuchuchunnaaDu; ayinanu aMdarikini okkaTae gati saMbhaviMchunani naenu grahiMchitini.

ప్రసంగి 2:15 కావున బుద్ధిహీనునికి సంభవించునట్లే నాకును సంభవించును గనుక నేను అధిక జ్ఞానము ఏల సంపాదించితినని నా హృదయమందనుకొంటిని. ఇదియు వ్యర్థమే.

prasaMgi 2:15 kaavuna buddhiheenuniki saMbhaviMchunaTlae naakunu saMbhaviMchunu ganuka naenu adhika j~naanamu aela saMpaadiMchitinani naa hRdayamaMdanukoMTini. idiyu vyarthamae.

ప్రసంగి 2:16 బుద్ధిహీనులను గూర్చినట్లుగానే జ్ఞానులను గూర్చియు జ్ఞాపకము ఎన్నటికిని యుంచబడదు; రాబోవు దినములలో వారందరును మరువబడినవారై యుందురు; జ్ఞానులు మృతినొందు విధమెట్టిదో బుద్ధిహీనులు మృతినొందు విధమట్టిదే.

prasaMgi 2:16 buddhiheenulanu goorchinaTlugaanae j~naanulanu goorchiyu j~naapakamu ennaTikini yuMchabaDadu; raabOvu dinamulalO vaaraMdarunu maruvabaDinavaarai yuMduru; j~naanulu mRtinoMdu vidhameTTidO buddhiheenulu mRtinoMdu vidhamaTTidae.

ప్రసంగి 2:17 ఇది చూడగా సూర్యుని క్రింద జరుగునది నాకు వ్యసనము పుట్టించెను అంతయు వ్యర్థముగాను ఒకడు గాలికై ప్రయాసపడినట్టుగాను కనబడెను గనుక బ్రదుకుట నాకసహ్యమాయెను.

prasaMgi 2:17 idi chooDagaa sooryuni kriMda jarugunadi naaku vyasanamu puTTiMchenu aMtayu vyarthamugaanu okaDu gaalikai prayaasapaDinaTTugaanu kanabaDenu ganuka bradukuTa naakasahyamaayenu.

ప్రసంగి 2:18 సూర్యుని క్రింద నేను ప్రయాసపడి చేసిన పనులన్నిటిని నా తరువాత వచ్చువానికి నేను విడిచిపెట్టవలెనని తెలిసికొని నేను వాటియందు అసహ్యపడితిని.

prasaMgi 2:18 sooryuni kriMda naenu prayaasapaDi chaesina panulanniTini naa taruvaata vachchuvaaniki naenu viDichipeTTavalenani telisikoni naenu vaaTiyaMdu asahyapaDitini.

ప్రసంగి 2:19 వాడు జ్ఞానము గలవాడై యుండునో బుద్ధిహీనుడై యుండునో అది ఎవనికి తెలియును? అయితే సూర్యుని క్రింద నేను ప్రయాసపడి జ్ఞానముచేత సంపాదించుకొన్న నా కష్టఫలమంతటి మీదను వాడు అధికారియై యుండును; ఇదియును వ్యర్థమే.

prasaMgi 2:19 vaaDu j~naanamu galavaaDai yuMDunO buddhiheenuDai yuMDunO adi evaniki teliyunu? ayitae sooryuni kriMda naenu prayaasapaDi j~naanamuchaeta saMpaadiMchukonna naa kashTaphalamaMtaTi meedanu vaaDu adhikaariyai yuMDunu; idiyunu vyarthamae.

ప్రసంగి 2:20 కావున సూర్యుని క్రింద నేను పడిన ప్రయాసమంతటి విషయమై నేను ఆశ విడిచినవాడనైతిని.

prasaMgi 2:20 kaavuna sooryuni kriMda naenu paDina prayaasamaMtaTi vishayamai naenu aaSa viDichinavaaDanaitini.

ప్రసంగి 2:21 ఒకడు జ్ఞానముతోను తెలివితోను యుక్తితోను ప్రయాసపడి ఏదో ఒక పని చేయును; అయితే దానికొరకు ప్రయాసపడని వానికి అతడు దానిని స్వాస్థ్యముగా ఇచ్చివేయవలసి వచ్చును; ఇదియు వ్యర్థమును గొప్ప చెడుగునైయున్నది.

prasaMgi 2:21 okaDu j~naanamutOnu telivitOnu yuktitOnu prayaasapaDi aedO oka pani chaeyunu; ayitae daanikoraku prayaasapaDani vaaniki

ataDu daanini svaasthyamugaa ichchivaeyavalasi vachchunu; idiyu vyarthamunu goppa cheDugunaiyunnadi.

ప్రసంగి 2:22 సూర్యుని క్రింద నరునికి తటస్థించు ప్రయాసమంతటిచేతను, వాడు తలపెట్టు కార్యములన్నిటిచేతను, వానికేమి దొరుకుచున్నది?

prasaMgi 2:22 sooryuni kriMda naruniki taTasthiMchu prayaasamaMtaTichaetanu, vaaDu talapeTTu kaaryamulanniTichaetanu, vaanikaemi dorukuchunnadi?

ప్రసంగి 2:23 వాని దినములన్నియు శ్రమకరములు, వాని పాట్లు వ్యసనకరములు, రాత్రియందైనను వాని మనస్సునకు నెమ్మది దొరకదు; ఇదియు వ్యర్థమే.

prasaMgi 2:23 vaani dinamulanniyu Sramakaramulu, vaani paaTlu vyasanakaramulu, raatriyaMdainanu vaani manassunaku nemmadi dorakadu; idiyu vyarthamae.

ప్రసంగి 2:24 అన్నపానములు పుచ్చుకొనుటకంటెను, తన కష్టార్జితముచేత సుఖపడుటకంటెను నరునికి మేలుకరమైనదేదియు లేదు. ఇదియును దేవునివలన కలుగునని నేను తెలిసికొంటిని.

prasaMgi 2:24 annapaanamulu puchchukonuTakaMTenu, tana kashTaarjitamuchaeta sukhapaDuTakaMTenu naruniki maelukaramainadaediyu laedu. idiyunu daevunivalana kalugunani naenu telisikoMTini.

ప్రసంగి 2:25 ఆయన సెలవులేక భోజనముచేసి సంతోషించుట ఎవరికి సాధ్యము?

prasaMgi 2:25 aayana selavulaeka bhOjanamuchaesi saMtOshiMchuTa evariki saadhyamu?

ప్రసంగి 2:26 ఏలయనగా దైవదృష్టికి మంచివాడుగా నుండువానికి దేవుడు జ్ఞానమును తెలివిని ఆనందమును అనుగ్రహించును; అయితే దైవదృష్టికి ఇష్టుడగు వానికిచ్చుటకై ప్రయాసపడి పోగుచేయు పనిని ఆయన పాపాత్మునికి నిర్ణయించును. ఇదియు వ్యర్థముగాను ఒకడు గాలికై ప్రయాసపడినట్టుగాను ఉన్నది.

prasaMgi 2:26 aelayanagaa daivadRshTiki maMchivaaDugaa nuMDuvaaniki daevuDu j~naanamunu telivini aanaMdamunu anugrahiMchunu; ayitae daivadRshTiki ishTuDagu vaanikichchuTakai prayaasapaDi pOguchaeyu panini aayana paapaatmuniki nirNayiMchunu. idiyu vyarthamugaanu okaDu gaalikai prayaasapaDinaTTugaanu unnadi.

BIBLE Nestam

Disciples of JESUS

prasaMgi

adhyaayamu 3

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 3:1 ప్రతి దానికి సమయము కలదు. ఆకాశము క్రింద ప్రతి ప్రయత్నమునకు సమయము కలదు.

prasaMgi 3:1 prati daaniki samayamu kaladu. aakaaSamu kriMda prati prayatnamunaku samayamu kaladu.

ప్రసంగి 3:2 పుట్టుటకు, చచ్చుటకు; నాటుటకు నాటబడినదాని పెరికివేయుటకు,

prasaMgi 3:2 puTTuTaku, chachchuTaku; naaTuTaku naaTabaDinadaani perikivaeyuTaku,

ప్రసంగి 3:3 చంపుటకు బాగుచేయుటకు; పడగొట్టుటకు కట్టుటకు;

prasaMgi 3:3 chaMpuTaku baaguchaeyuTaku; paDagoTTuTaku kaTTuTaku;

ప్రసంగి 3:4 ఏడ్చుటకు నవ్వుటకు; దుఃఖించుటకు నాట్యమాడుటకు;

prasaMgi 3:4 aeDchuTaku navvuTaku; du@hkhiMchuTaku naaTyamaaDuTaku;

ప్రసంగి 3:5 రాళ్లను పారవేయుటకు రాళ్లను కుప్పవేయుటకు; కౌగలించుటకు కౌగలించుట మానుటకు;

prasaMgi 3:5 raaLlanu paaravaeyuTaku raaLlanu kuppavaeyuTaku; kaugaliMchuTaku kaugaliMchuTa maanuTaku;

ప్రసంగి 3:6 వెదకుటకు పోగొట్టుకొనుటకు, దాచుకొనుటకు పారవేయుటకు;

prasaMgi 3:6 vedakuTaku pOgoTTukonuTaku, daachukonuTaku paaravaeyuTaku;

ప్రసంగి 3:7 చింపుటకు కుట్టుటకు; మౌనముగా నుండుటకు మాటలాడుటకు;

prasaMgi 3:7 chiMpuTaku kuTTuTaku; maunamugaa nuMDuTaku maaTalaaDuTaku;

ప్రసంగి 3:8 ప్రేమించుటకు ద్వేషించుటకు; యుద్ధము చేయుటకు సమాధానపడుటకు.

prasaMgi 3:8 praemiMchuTaku dvaeshiMchuTaku; yuddhamu chaeyuTaku samaadhaanapaDuTaku.

ప్రసంగి 3:9 కష్టపడినవారికి తమ కష్టమువలన వచ్చిన లాభమేమి?

prasaMgi 3:9 kashTapaDinavaariki tama kashTamuvalana vachchina laabhamaemi?

ప్రసంగి 3:10 నరులు అభ్యాసము పొందవలెనని దేవుడు వారికి పెట్టియున్న కష్టానుభవమును నేను చూచితిని.

prasaMgi 3:10 narulu abhyaasamu poMdavalenani daevuDu vaariki peTTiyunna kashTaanubhavamunu naenu choochitini.

ప్రసంగి 3:11 దేనికాలమునందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించియున్నాడు; ఆయన శాశ్వతకాల జ్ఞానమును నరుల హృదయమందుంచియున్నాడు గాని దేవుడు చేయు క్రియలను పరిశీలనగా తెలిసికొనుటకు అది చాలదు.

prasaMgi 3:11 daenikaalamunaMdu adi chakkagaa nuMDunaTlu samastamunu aayana niyamiMchiyunnaaDu; aayana SaaSvatakaala j~naanamunu narula hRdayamaMduMchiyunnaaDu gaani daevuDu chaeyu kriyalanu pariSeelanagaa telisikonuTaku adi chaaladu.

ప్రసంగి 3:12 కావున సంతోషముగా నుండుటకంటెను తమ బ్రదుకును సుఖముగా వెళ్లబుచ్చుటకంటెను, శ్రేష్ఠమైనదేదియు నరులకు లేదని నేను తెలిసికొంటిని.

prasaMgi 3:12 kaavuna saMtOshamugaa nuMDuTakaMTenu tama bradukunu sukhamugaa veLlabuchchuTakaMTenu, SraeshThamainadaediyu narulaku laedani naenu telisikoMTini.

ప్రసంగి 3:13 మరియు ప్రతివాడు అన్నపానములు పుచ్చుకొనుచు తన కష్టార్జితమువలన సుఖమనుభవించుట దేవుడిచ్చు బహుమానమే అని తెలిసికొంటిని.

prasaMgi 3:13 mariyu prativaaDu annapaanamulu puchchukonuchu tana kashTaarjitamuvalana sukhamanubhaviMchuTa daevuDichchu bahumaanamae ani telisikoMTini.

ప్రసంగి 3:14 దేవుడు చేయు పనులన్నియు శాశ్వతములని నేను తెలిసికొంటిని; దాని కేదియు చేర్చబడదు దానినుండి ఏదియు తీయబడదు; మనుష్యులు తనయందు భయభక్తులు కలిగియుండునట్లు దేవుడిట్టి నియమము చేసియున్నాడు.

prasaMgi 3:14 daevuDu chaeyu panulanniyu SaaSvatamulani naenu telisikoMTini; daani kaediyu chaerchabaDadu daaninuMDi aediyu teeyabaDadu; manushyulu tanayaMdu bhayabhaktulu kaligiyuMDunaTlu daevuDiTTi niyamamu chaesiyunnaaDu.

ప్రసంగి 3:15 ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయిన దానిని దేవుడు మరల రప్పించును.

prasaMgi 3:15 muMdu jariginadae ippuDunu jarugunu; jarugabOvunadi poorvamaMdu jariginadae; jarigipOyina daanini daevuDu marala rappiMchunu.

ప్రసంగి 3:16 మరియు లోకమునందు విమర్శ స్థానమున దుర్మార్గత జరుగుటయు, న్యాయముండవలసిన స్థానమున దుర్మార్గత జరుగుటయు నాకు కనబడెను.

prasaMgi 3:16 mariyu lOkamunaMdu vimarSa sthaanamuna durmaargata jaruguTayu, nyaayamuMDavalasina sthaanamuna durmaargata jaruguTayu naaku kanabaDenu.

ప్రసంగి 3:17 ప్రతి ప్రయత్నమునకును ప్రతి క్రియకును తగిన సమయమున్నదనియు, నీతిమంతులకును దుర్మార్గులకును దేవుడే తీర్పు తీర్చుననియు నా హృదయములో నేననుకొంటిని.

prasaMgi 3:17 prati prayatnamunakunu prati kriyakunu tagina samayamunnadaniyu, neetimaMtulakunu durmaargulakunu daevuDae teerpu teerchunaniyu naa hRdayamulO naenanukoMTini.

ప్రసంగి 3:18 కాగా తాము మృగములవంటివారని నరులు తెలిసికొనునట్లును, దేవుడు వారిని విమర్శించునట్లును ఈలాగు జరుగుచున్నదని అనుకొంటిని.

prasaMgi 3:18 kaagaa taamu mRgamulavaMTivaarani narulu telisikonunaTlunu, daevuDu vaarini vimarSiMchunaTlunu eelaagu jaruguchunnadani anukoMTini.

ప్రసంగి 3:19 నరులకు సంభవించునది యేదో అదే, మృగములకు సంభవించును; వారికిని వాటికిని కలుగు గతి ఒక్కటే; నరులు చచ్చునట్లు మృగములును చచ్చును; సకల జీవులకు ఒక్కటే ప్రాణము; మృగములకంటె నరుల కేమియు ఎక్కువలేదు; సమస్తమును వ్యర్థము.

prasaMgi 3:19 narulaku saMbhaviMchunadi yaedO adae, mRgamulaku saMbhaviMchunu; vaarikini vaaTikini kalugu gati okkaTae; narulu chachchunaTlu mRgamulunu chachchunu; sakala jeevulaku okkaTae praaNamu; mRgamulakaMTe narula kaemiyu ekkuvalaedu; samastamunu vyarthamu.

ప్రసంగి 3:20 సమస్తము ఒక్క స్థలమునకే పోవును; సమస్తము మంటిలోనుండి పుట్టెను, సమస్తము మంటికే తిరిగిపోవును.

prasaMgi 3:20 samastamu okka sthalamunakae pOvunu; samastamu maMTilOnuMDi puTTenu, samastamu maMTikae tirigipOvunu.

ప్రసంగి 3:21 నరుల ఆత్మ పరమున కెక్కిపోవునో లేదో, మృగముల ప్రాణము భూమికి దిగిపోవునో లేదో యెవరికి తెలియును?

prasaMgi 3:21 narula aatma paramuna kekkipOvunO laedO, mRgamula praaNamu bhoomiki digipOvunO laedO yevariki teliyunu?

ప్రసంగి 3:22 కాగా తమకు తరువాత జరుగుదానిని చూచుటకై నరుని తిరిగి లేపికొని పోవువాడెవడును లేకపోవుట నేను చూడగా వారు తమ క్రియలయందు సంతోషించుటకంటె వారికి మరి ఏ మేలును లేదను సంగతి నేను తెలిసికొంటిని; ఇదే వారి భాగము.

prasaMgi 3:22 kaagaa tamaku taruvaata jarugudaanini choochuTakai naruni tirigi laepikoni pOvuvaaDevaDunu laekapOvuTa naenu chooDagaa vaaru tama kriyalayaMdu saMtOshiMchuTakaMTe vaariki mari ae maelunu laedanu saMgati naenu telisikoMTini; idae vaari bhaagamu.

BIBLE Nestam
Disciples of JESUS

prasaMgi

adhyaayamu 4

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 4:1 పిమ్మట సూర్యునిక్రింద జరుగు వివిధమైన అన్యాయ క్రియలను గురించి నేను యోచించితిని. బాధింపబడువారు ఆదరించు దిక్కులేక కన్నీళ్లు విడుచుదురు; వారిని బాధపెట్టువారు బలవంతులు గనుక ఆదరించువాడెవడును లేకపోయెను.

prasaMgi 4:1 pimmaTa sooryunikriMda jarugu vividhamaina anyaaya kriyalanu guriMchi naenu yOchiMchitini. baadhiMpabaDuvaaru aadariMchu dikkulaeka kanneeLlu viDuchuduru; vaarini baadhapeTTuvaaru balavaMtulu ganuka aadariMchuvaaDevaDunu laekapOyenu.

ప్రసంగి 4:2 కాబట్టి యింకను బ్రదుకుచున్న వారికంటె ఇంతకుముందు కాలము చేసినవారే ధన్యులనుకొంటిని.

prasaMgi 4:2 kaabaTTi yiMkanu bradukuchunna vaarikaMTe iMtakumuMdu kaalamu chaesinavaarae dhanyulanukoMTini.

ప్రసంగి 4:3 ఇంకను పుట్టనివారు సూర్యునిక్రింద జరుగు అన్యాయపు పనులు చూచియుండని హేతువుచేత ఈ ఉభయులకంటెను వారే ధన్యులనుకొంటిని.

prasaMgi 4:3 iMkanu puTTanivaaru sooryunikriMda jarugu anyaayapu panulu choochiyuMDani haetuvuchaeta ee ubhayulakaMTenu vaarae dhanyulanukoMTini.

ప్రసంగి 4:4 మరియు కష్టమంతయు నేర్పుతో కూడిన పనులన్నియు నరులకు రోషకారణములని నాకు కనబడెను; ఇదియు వ్యర్థముగా నొకడు గాలిని పట్టుకొనుటకై చేయు ప్రయత్నమువలె నున్నది.

prasaMgi 4:4 mariyu kashTamaMtayu naerputO kooDina panulanniyu narulaku rOshakaaraNamulani naaku kanabaDenu; idiyu vyarthamugaa nokaDu gaalini paTTukonuTakai chaeyu prayatnamuvale nunnadi.

ప్రసంగి 4:5 బుద్ధిహీనుడు చేతులు ముడుచుకొని తన మాంసము భక్షించును.

prasaMgi 4:5 buddhiheenuDu chaetulu muDuchukoni tana maaMsamu bhakshiMchunu.

ప్రసంగి 4:6 శ్రమయును గాలికైన యత్నములును రెండుచేతులనిండ నుండుటకంటె ఒకచేతినిండ నెమ్మదికలిగి యుండుట మేలు.

prasaMgi 4:6 Sramayunu gaalikaina yatnamulunu reMDuchaetulaniMDa nuMDuTakaMTe okachaetiniMDa nemmadikaligi yuMDuTa maelu.

ప్రసంగి 4:7 నేనాలోచింపగా వ్యర్థమైనది మరియొకటి సూర్యుని క్రింద నాకు కనబడెను.

prasaMgi 4:7 naenaalOchiMpagaa vyarthamainadi mariyokaTi sooryuni kriMda naaku kanabaDenu.

ప్రసంగి 4:8 ఒంటరిగానున్న ఒకడు కలడు, అతనికి జతగాడు లేడు కుమారుడు లేడు సహోదరుడు లేడు; అయినను అతడు ఎడతెగక కష్టపడును; అతని కన్ను ఐశ్వర్యముచేత తృప్తిపొందదు, అతడు సుఖమనునది నేనెరుగక ఎవరి నిమిత్తము కష్టపడుచున్నానని అనుకొనడు; ఇదియు వ్యర్థమైనదై బహు చింత కలిగించును.

prasaMgi 4:8 oMTarigaanunna okaDu kalaDu, ataniki jatagaaDu laeDu kumaaruDu laeDu sahOdaruDu laeDu; ayinanu ataDu eDategaka kashTapaDunu; atani kannu aiSvaryamuchaeta tRptipoMdadu, ataDu sukhamanunadi naenerugaka evari nimittamu kashTapaDuchunnaanani anukonaDu; idiyu vyarthamainadai bahu chiMta kaligiMchunu.

ప్రసంగి 4:9 ఇద్దరి కష్టముచేత ఉభయులకు మంచి ఫలము కలుగును గనుక ఒంటిగాడై యుండుటకంటె ఇద్దరు కూడియుండుట మేలు.

prasaMgi 4:9 iddari kashTamuchaeta ubhayulaku maMchi phalamu kalugunu ganuka oMTigaaDai yuMDuTakaMTe iddaru kooDiyuMDuTa maelu.

ప్రసంగి 4:10 వారు పడిపోయినను ఒకడు తనతోడివానిని లేవనెత్తును; అయితే ఒంటరిగాడు పడిపోయినయెడల వానికి శ్రమయే కలుగును, వాని లేవనెత్తువాడు లేకపోవును.

prasaMgi 4:10 vaaru paDipOyinanu okaDu tanatODivaanini laevanettunu; ayitae oMTarigaaDu paDipOyinayeDala vaaniki Sramayae kalugunu, vaani laevanettuvaaDu laekapOvunu.

ప్రసంగి 4:11 ఇద్దరు కలిసి పండుకొనినయెడల వారికి వెట్ట కలుగును; ఒంటరిగానికి వెట్ట ఏలాగు పుట్టును?

prasaMgi 4:11 iddaru kalisi paMDukoninayeDala vaariki veTTa kalugunu; oMTarigaaniki veTTa aelaagu puTTunu?

ప్రసంగి 4:12 ఒంటరియగు నొకనిమీద మరియొకడు పడినయెడల ఇద్దరు కూడి వాని నెదిరింపగలరు, మూడు పేటల త్రాడు త్వరగా తెగిపోదు గదా?

prasaMgi 4:12 oMTariyagu nokanimeeda mariyokaDu paDinayeDala iddaru kooDi vaani nediriMpagalaru, mooDu paeTala traaDu tvaragaa tegipOdu gadaa?

ప్రసంగి 4:13 మూఢత్వముచేత బుద్ధి మాటలకిక చెవియొగ్గలేని ముసలి రాజుకంటె బీదవాడైన జ్ఞానవంతుడగు చిన్నవాడే శ్రేష్ఠుడు.

prasaMgi 4:13 mooDhatvamuchaeta buddhi maaTalakika cheviyoggalaeni musali raajukaMTe beedavaaDaina j~naanavaMtuDagu chinnavaaDae SraeshThuDu.

ప్రసంగి 4:14 అట్టివాడు తన దేశమందు బీదవాడుగా పుట్టినను పట్టాభిషేకము నొందుటకు చెరసాలలోనుండి బయలువెళ్లును.

prasaMgi 4:14 aTTivaaDu tana daeSamaMdu beedavaaDugaa puTTinanu paTTaabhishaekamu noMduTaku cherasaalalOnuMDi bayaluveLlunu.

ప్రసంగి 4:15 సూర్యునిక్రింద సంచరించు సజీవులందరు గతించిన రాజునకు బదులుగా రాజైన ఆ చిన్నవాని పక్షమున నుందురని నేను తెలిసికొంటిని.

prasaMgi 4:15 sooryunikriMda saMchariMchu sajeevulaMdaru gatiMchina raajunaku badulugaa raajaina aa chinnavaani pakshamuna nuMdurani naenu telisikoMTini.

ప్రసంగి 4:16 అతని ఆధిపత్యము క్రింది జనులకు లెక్కయే లేదు, అయినను తరువాత రాబోవువారు వీనియందు ఇష్టపడరు. నిజముగా ఇదియు వ్యర్థమే, ఒకడు గాలికై ప్రయాసపడినట్టే.

prasaMgi 4:16 atani aadhipatyamu kriMdi janulaku lekkayae laedu, ayinanu taruvaata raabOvuvaaru veeniyaMdu ishTapaDaru. nijamugaa idiyu vyarthamae, okaDu gaalikai prayaasapaDinaTTae.

BIBLE Nestam
Disciples of JESUS

prasaMgi

adhyaayamu 5

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 5:1 నీవు దేవుని మందిరమునకు పోవునప్పుడు నీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము; బుద్ధిహీనులు అర్పించునట్లుగా బలి అర్పించుటకంటె సమీపించి ఆలకించుట శ్రేష్ఠము; వారు తెలియకయే దుర్మార్గపు పనులు చేయుదురు.

prasaMgi 5:1 neevu daevuni maMdiramunaku pOvunappuDu nee pravartana jaagrattagaa choochukonumu; buddhiheenulu arpiMchunaTlugaa bali arpiMchuTakaMTe sameepiMchi aalakiMchuTa SraeshThamu; vaaru teliyakayae durmaargapu panulu chaeyuduru.

ప్రసంగి 5:2 నీవు దేవుని సన్నిధిని అనాలోచనగా పలుకుటకు నీ హృదయమును త్వరపడనియ్యక నీ నోటిని కాచుకొమ్ము; దేవుడు ఆకాశమందున్నాడు నీవు భూమిమీద ఉన్నావు, కావున నీ మాటలు కొద్దిగా ఉండవలెను.

prasaMgi 5:2 neevu daevuni sannidhini anaalOchanagaa palukuTaku nee hRdayamunu tvarapaDaniyyaka nee nOTini kaachukommu; daevuDu aakaaSamaMdunnaaDu neevu bhoomimeeda unnaavu, kaavuna nee maaTalu koddigaa uMDavalenu.

ప్రసంగి 5:3 విస్తారమైన పనిపాటులవలన స్వప్నము పుట్టును, పెక్కు మాటలు పలుకువాడు బుద్ధిహీనుడగును.

prasaMgi 5:3 vistaaramaina panipaaTulavalana svapnamu puTTunu, pekku maaTalu palukuvaaDu buddhiheenuDagunu.

ప్రసంగి 5:4 నీవు దేవునికి మ్రొక్కుబడి చేసికొనినయెడల దానిని చెల్లించుటకు ఆలస్యము చేయకుము; బుద్ధిహీనులయందు ఆయనకిష్టము లేదు.

prasaMgi 5:4 neevu daevuniki mrokkubaDi chaesikoninayeDala daanini chelliMchuTaku aalasyamu chaeyakumu; buddhiheenulayaMdu aayanakishTamu laedu.

ప్రసంగి 5:5 నీవు మ్రొక్కుకొనినదాని చెల్లించుము, నీవు మ్రొక్కుకొని చెల్లింపకుండుటకంటె మ్రొక్కుకొనకుండుటయే మేలు.

prasaMgi 5:5 neevu mrokkukoninadaani chelliMchumu, neevu mrokkukoni chelliMpakuMDuTakaMTe mrokkukonakuMDuTayae maelu.

ప్రసంగి 5:6 నీ దేహమును శిక్షకు లోపరచునంత పని నీ నోటివలన జరుగనియ్యకుము; అది పొరపాటుచేత జరిగెనని దూత యెదుట చెప్పకుము; నీ మాటలవలన దేవునికి కోపము పుట్టించి నీవేల నీ కష్టమును వ్యర్థపరచుకొనెదవు?

prasaMgi 5:6 nee daehamunu Sikshaku lOparachunaMta pani nee nOTivalana jaruganiyyakumu; adi porapaaTuchaeta jarigenani doota yeduTa cheppakumu; nee maaTalavalana daevuniki kOpamu puTTiMchi neevaela nee kashTamunu vyarthaparachukonedavu?

ప్రసంగి 5:7 అధికమైన స్వప్నములును మాటలును నిష్ప్రయోజనములు; నీమట్టుకు నీవు దేవునియందు భయభక్తులు కలిగియుండుము.

prasaMgi 5:7 adhikamaina svapnamulunu maaTalunu nish^prayOjanamulu; neemaTTuku neevu daevuniyaMdu bhayabhaktulu kaligiyuMDumu.

ప్రసంగి 5:8 ఒక రాజ్యమందు బీదలను బాధించుటయు, ధర్మమును న్యాయమును బలాత్కారముచేత మీరుటయు నీకు కనబడినయెడల దానికి ఆశ్చర్యపడకుము; అధికారము నొందినవారిమీద మరి ఎక్కువ అధికారము నొందినవారున్నారు; మరియు మరి ఎక్కువైన అధికారము నొందినవాడు వారికి పైగా నున్నాడు.

prasaMgi 5:8 oka raajyamaMdu beedalanu baadhiMchuTayu, dharmamunu nyaayamunu balaatkaaramuchaeta meeruTayu neeku kanabaDinayeDala daaniki aaScharyapaDakumu; adhikaaramu noMdinavaarimeeda mari ekkuva adhikaaramu noMdinavaarunnaaru; mariyu mari ekkuvaina adhikaaramu noMdinavaaDu vaariki paigaa nunnaaDu.

ప్రసంగి 5:9 ఏ దేశములో రాజు భూమి విషయమై శ్రద్ధ పుచ్చుకొనునో ఆ దేశమునకు సర్వ విషయములయందు మేలు కలుగును.

prasaMgi 5:9 ae daeSamulO raaju bhoomi vishayamai Sraddha puchchukonunO aa daeSamunaku sarva vishayamulayaMdu maelu kalugunu.

ప్రసంగి 5:10 ద్రవ్యము నపేక్షించువాడు ద్రవ్యముచేత తృప్తి నొందడు, ధనసమృద్ధి నపేక్షించువాడు దానిచేత తృప్తి నొందడు; ఇదియు వ్యర్థమే.

prasaMgi 5:10 dravyamu napaekshiMchuvaaDu dravyamuchaeta tRpti noMdaDu, dhanasamRddhi napaekshiMchuvaaDu daanichaeta tRpti noMdaDu; idiyu vyarthamae.

ప్రసంగి 5:11 ఆస్తి యెక్కువైనయెడల దాని భక్షించువారును ఎక్కువ అగుదురు; కన్నులార చూచుటయే గాక ఆస్తిపరునికి తన ఆస్తివలని ప్రయోజనమేమి?

prasaMgi 5:11 aasti yekkuvainayeDala daani bhakshiMchuvaarunu ekkuva aguduru; kannulaara choochuTayae gaaka aastiparuniki tana aastivalani prayOjanamaemi?

ప్రసంగి 5:12 కష్టజీవులు కొద్దిగా తినినను ఎక్కువగా తినినను సుఖనిద్ర నొందుదురు; అయితే ఐశ్వర్యవంతులకు తమ ధనసమృద్ధిచేత నిద్రపట్టదు.

prasaMgi 5:12 kashTajeevulu koddigaa tininanu ekkuvagaa tininanu sukhanidra noMduduru; ayitae aiSvaryavaMtulaku tama dhanasamRdhthichaeta nidrapaTTadu.

ప్రసంగి 5:13 సూర్యుని క్రింద మనస్సునకు ఆయాసకరమైనదొకటి జరుగుట నేను చూచితిని. అదేదనగా ఆస్తిగలవాడు తన ఆస్తిని దాచిపెట్టుకొని తనకు నాశనము తెప్పించుకొనును.

prasaMgi 5:13 sooryuni kriMda manassunaku aayaasakaramainadokaTi jaruguTa naenu choochitini. adaedanagaa aastigalavaaDu tana aastini daachipeTTukoni tanaku naaSanamu teppiMchukonunu.

ప్రసంగి 5:14 అయితే ఆ ఆస్తి దురదృష్టమువలన నశించిపోవును; అతడు పుత్రులు గలవాడైనను అతని చేతిలో ఏమియు లేకపోవును.

prasaMgi 5:14 ayitae aa aasti duradRshTamuvalana naSiMchipOvunu; ataDu putrulu galavaaDainanu atani chaetilO aemiyu laekapOvunu.

ప్రసంగి 5:15 వాడు ఏ ప్రకారముగా తల్లి గర్భమునుండి వచ్చెనో ఆ ప్రకారముగానే తాను వచ్చినట్లే దిగంబరిగానే మరల పోవును, తాను ప్రయాసపడి చేసికొనినదానిలో ఏదైనను చేత పట్టుకొనిపోడు;

prasaMgi 5:15 vaaDu ae prakaaramugaa talli garbhamunuMDi vachchenO aa prakaaramugaanae taanu vachchinaTlae digaMbarigaanae marala pOvunu, taanu prayaasapaDi chaesikoninadaanilO aedainanu chaeta paTTukonipODu;

ప్రసంగి 5:16 అతడు వచ్చిన ప్రకారముగానే మరల పోవును; గాలికి ప్రయాసపడి సంపాదించిన దానివలన వానికి లాభమేమి?

prasaMgi 5:16 ataDu vachchina prakaaramugaanae marala pOvunu; gaaliki prayaasapaDi saMpaadiMchina daanivalana vaaniki laabhamaemi?

ప్రసంగి 5:17 ఇదియు మనస్సునకు ఆయాసకరమైనదే, తన దినములన్నియు అతడు చీకటిలో భోజనము చేయును, అతనికి వ్యాకులమును, రోగమును, అసహ్యమును కలుగును.

prasaMgi 5:17 idiyu manassunaku aayaasakaramainadae, tana dinamulanniyu ataDu cheekaTilO bhOjanamu chaeyunu, ataniki vyaakulamunu, rOgamunu, asahyamunu kalugunu.

ప్రసంగి 5:18 మరియు కోరదగినదిగాను చూడ ముచ్చటయైనదిగాను నాకు కనబడినది ఏదనగా, దేవుడు తనకు నియమించిన ఆయుష్కాల దినములన్నియు ఒకడు అన్నపానములు పుచ్చుకొనుచు తన కష్టార్జితమంతటివలన క్షేమముగా బ్రదుకుచుండుటయే, ఇదియే వానికి భాగ్యము.

prasaMgi 5:18 mariyu kOradaginadigaanu chooDa muchchaTayainadigaanu naaku kanabaDinadi aedanagaa, daevuDu tanaku niyamiMchina aayushkaala dinamulanniyu okaDu annapaanamulu puchchukonuchu tana kashTaarjitamaMtaTivalana kshaemamugaa bradukuchuMDuTayae, idiyae vaaniki bhaagyamu.

ప్రసంగి 5:19 మరియు దేవుడు ఒకనికి ధనధాన్యసమృద్ధి ఇచ్చి దానియందు తన భాగము అనుభవించుటకును, అన్నపానములు పుచ్చుకొనుటకును, తన కష్టార్జితమందు సంతోషించుటకును వీలు కలుగజేసినయెడల అతనికి ఆ స్థితి దేవుని ఆశీర్వాదమువలన కలిగినదనుకొనవలెను.

prasaMgi 5:19 mariyu daevuDu okaniki dhanadhaanyasamRddhi ichchi daaniyaMdu tana bhaagamu anubhaviMchuTakunu, annapaanamulu puchchukonuTakunu, tana kashTaarjitamaMdu saMtOshiMchuTakunu veelu kalugajaesinayeDala ataniki aa sthiti daevuni aaSeervaadamuvalana kaliginadanukonavalenu.

ప్రసంగి 5:20 అట్టివానికి దేవుడు హృదయానందము దయచేసియున్నాడు గనుక అతడు తన ఆయుష్కాల దినములను జ్ఞాపకము చేసికొనడు.

prasaMgi 5:20 aTTivaaniki daevuDu hRdayaanaMdamu dayachaesiyunnaaDu ganuka ataDu tana aayushkaala dinamulanu j~naapakamu chaesikonaDu.

BIBLE Nestam
Disciples of JESUS

prasaMgi

adhyaayamu 6

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 6:1 సూర్యుని క్రింద దురవస్థ యొకటి నాకు కనబడెను, అది మనుష్యులకు బహు విశేషముగా కలుగుచున్నది

prasaMgi 6:1 sooryuni kriMda duravastha yokaTi naaku kanabaDenu, adi manushyulaku bahu viSaeshamugaa kaluguchunnadi

ప్రసంగి 6:2 ఏమనగా, దేవుడు ఒకనికి ధనధాన్య సమృద్ధిని ఘనతను అనుగ్రహించును. అతడేమేమి కోరినను అది అతనికి తక్కువ కాకుండును; అయినను దాని ననుభవించుటకు దేవుడు వానికి శక్తి ననుగ్రహింపడు, అన్యుడు దాని ననుభవించును; ఇది వ్యర్థముగాను గొప్ప దురవస్థగాను కనబడుచున్నది.

prasaMgi 6:2 aemanagaa, daevuDu okaniki dhanadhaanya samRddhini ghanatanu anugrahiMchunu. ataDaemaemi kOrinanu adi ataniki takkuva kaakuMDunu; ayinanu daani nanubhaviMchuTaku daevuDu vaaniki Sakti nanugrahiMpaDu, anyuDu daani nanubhaviMchunu; idi vyarthamugaanu goppa duravasthagaanu kanabaDuchunnadi.

ప్రసంగి 6:3 ఒకడు నూరుమంది పిల్లలను కని దీర్ఘాయుష్మంతుడై చిరకాలము జీవించినను, అతడు సుఖానుభవము నెరుగకయు తగిన రీతిని సమాధి చేయబడకయు నుండినయెడల వాని గతికంటె పడిపోయిన పిండము యొక్క గతి మేలని నేననుకొనుచున్నాను

prasaMgi 6:3 okaDu noorumaMdi pillalanu kani deerghaayushmaMtuDai chirakaalamu jeeviMchinanu, ataDu sukhaanubhavamu nerugakayu tagina reetini samaadhi chaeyabaDakayu nuMDinayeDala vaani gatikaMTe paDipOyina piMDamu yokka gati maelani naenanukonuchunnaanu

ప్రసంగి 6:4 అది లేమిడితో వచ్చి చీకటిలోనికి పోవును, దాని పేరు చీకటిచేత కమ్మబడెను.

prasaMgi 6:4 adi laemiDitO vachchi cheekaTilOniki pOvunu, daani paeru cheekaTichaeta kammabaDenu.

ప్రసంగి 6:5 అది సూర్యుని చూచినది కాదు, ఏ సంగతియు దానికి తెలియదు, అతని గతికంటె దాని గతి నెమ్మది గలది.

prasaMgi 6:5 adi sooryuni choochinadi kaadu, ae saMgatiyu daaniki teliyadu, atani gatikaMTe daani gati nemmadi galadi.

ప్రసంగి 6:6 అట్టివాడు రెండువేల సంవత్సరములు బ్రదికియు మేలు కానక యున్నయెడల వాని గతి అంతే; అందరును ఒక స్థలమునకే వెళ్లుదురు గదా.

prasaMgi 6:6 aTTivaaDu reMDuvaela saMvatsaramulu bradikiyu maelu kaanaka yunnayeDala vaani gati aMtae; aMdarunu oka sthalamunakae veLluduru gadaa.

ప్రసంగి 6:7 మనుష్యుల ప్రయాసమంతయు వారి నోటికే గదా; అయినను వారి మనస్సు సంతుష్టినొందదు.

prasaMgi 6:7 manushyula prayaasamaMtayu vaari nOTikae gadaa; ayinanu vaari manassu saMtushTinoMdadu.

ప్రసంగి 6:8 బుద్ధిహీనులకంటె జ్ఞానుల విశేషమేమి? సజీవులయెదుట బ్రదుకనేర్చిన బీదవారికి కలిగిన విశేషమేమి?

prasaMgi 6:8 buddhiheenulakaMTe j~naanula viSaeshamaemi? sajeevulayeduTa bradukanaerchina beedavaariki kaligina viSaeshamaemi?

ప్రసంగి 6:9 మనస్సు అడియాశలు కలిగి తిరుగులాడుటకన్న ఎదుట నున్నదానిని అనుభవించుట మేలు; ఇదియు వ్యర్థమే, గాలికై ప్రయాసపడినట్టే.

prasaMgi 6:9 manassu aDiyaaSalu kaligi tirugulaaDuTakanna eduTa nunnadaanini anubhaviMchuTa maelu; idiyu vyarthamae, gaalikai prayaasapaDinaTTae.

ప్రసంగి 6:10 ముందుండినది బహుకాలము క్రిందనే తెలియబడెను; ఆ యా మనుష్యులు ఎట్టివారగుదురో అది నిర్ణయమాయెను; తమకంటె బలవంతుడైన వానితో వారు వ్యాజ్యెమాడజాలరు.

prasaMgi 6:10 muMduMDinadi bahukaalamu kriMdanae teliyabaDenu; aa yaa manushyulu eTTivaaragudurO adi nirNayamaayenu; tamakaMTe balavaMtuDaina vaanitO vaaru vyaajyemaaDajaalaru.

ప్రసంగి 6:11 పలుకబడిన మాటలలో నిరర్థకమైన మాటలు చాల ఉండును; వాటివలన నరులకేమి లాభము?

prasaMgi 6:11 palukabaDina maaTalalO nirarthakamaina maaTalu chaala uMDunu; vaaTivalana narulakaemi laabhamu?

ప్రసంగి 6:12 నీడవలె తమ దినములన్నియు వ్యర్థముగా గడుపుకొను మనుష్యుల బ్రదుకునందు ఏది వారికి క్షేమకరమైనదొ యవరికి తెలియును? వారు పోయిన తరువాత ఏమి సంభవించునో వారితో ఎవరు చెప్పగలరు?

prasaMgi 6:12 neeDavale tama dinamulanniyu vyarthamugaa gaDupukonu manushyula bradukunaMdu aedi vaariki kshaemakaramainado yavariki

teliyunu? vaaru pOyina taruvaata aemi saMbhaviMchunO vaaritO evaru cheppagalaru?

BIBLE Nestam
Disciples of JESUS

prasaMgi

adhyaayamu 7

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 7:1 సుగంధతైలముకంటె మంచి పేరు మేలు; ఒకని జన్మదినముకంటె మరణదినమే మేలు.

prasaMgi 7:1 sugaMdhatailamukaMTe maMchi paeru maelu; okani janmadinamukaMTe maraNadinamae maelu.

ప్రసంగి 7:2 విందు జరుగుచున్న యింటికి పోవుటకంటె ప్రలాపించుచున్నవారి యింటికి పోవుట మేలు; ఏలయనగా మరణము అందరికిని వచ్చును గనుక బ్రదుకువారు దానిని మనస్సున పెట్టుదురు.

prasaMgi 7:2 viMdu jaruguchunna yiMTiki pOvuTakaMTe pralaapiMchuchunnavaari yiMTiki pOvuTa maelu; aelayanagaa maraNamu aMdarikini vachchunu ganuka bradukuvaaru daanini manassuna peTTuduru.

ప్రసంగి 7:3 నవ్వుటకంటె దుఃఖపడుట మేలు; ఏలయనగా ఖిన్నమైన ముఖము హృదయమును గుణపరచును.

prasaMgi 7:3 navvuTakaMTe du@hkhapaDuTa maelu; aelayanagaa khinnamaina mukhamu hRdayamunu guNaparachunu.

ప్రసంగి 7:4 జ్ఞానుల మనస్సు ప్రలాపించువారి యింటిమీదనుండును; అయితే బుద్ధిహీనుల తలంపు సంతోషించువారి మధ్యనుండును.

prasaMgi 7:4 j~naanula manassu pralaapiMchuvaari yiMTimeedanuMDunu; ayitae buddhiheenula talaMpu saMtOshiMchuvaari madhyanuMDunu.

ప్రసంగి 7:5 బుద్ధిహీనుల పాటలు వినుటకంటె జ్ఞానుల గద్దింపు వినుట మేలు.

prasaMgi 7:5 buddhiheenula paaTalu vinuTakaMTe j~naanula gaddiMpu vinuTa maelu.

ప్రసంగి 7:6 ఏలయనగా బానక్రింద చిటపటయను చితుకుల మంట ఎట్టిదో బుద్ధిహీనుల నవ్వు అట్టిదే; ఇదియు వ్యర్థము.

prasaMgi 7:6 aelayanagaa baanakriMda chiTapaTayanu chitukula maMTa eTTidO buddhiheenula navvu aTTidae; idiyu vyarthamu.

ప్రసంగి 7:7 అన్యాయము చేయుటవలన జ్ఞానులు తమ బుద్ధిని కోలుపోవుదురు; లంచము పుచ్చుకొనుటచేత మనస్సు చెడును.

prasaMgi 7:7 anyaayamu chaeyuTavalana j~naanulu tama buddhini kOlupOvuduru; laMchamu puchchukonuTachaeta manassu cheDunu.

ప్రసంగి 7:8 కార్యారంభముకంటె కార్యాంతము మేలు; అహంకారము గలవానికంటె శాంతము గలవాడు శ్రేష్ఠుడు

prasaMgi 7:8 kaaryaaraMbhamukaMTe kaaryaaMtamu maelu; ahaMkaaramu galavaanikaMTe SaaMtamu galavaaDu SraeshThuDu

ప్రసంగి 7:9 ఆత్రపడి కోపపడవద్దు; బుద్ధిహీనుల అంతరింద్రియములందు కోపము సుఖనివాసము చేయును.

prasaMgi 7:9 aatrapaDi kOpapaDavaddu; buddhiheenula aMtariMdriyamulaMdu kOpamu sukhanivaasamu chaeyunu.

ప్రసంగి 7:10 ఈ దినములకంటె మునుపటి దినములు ఏల క్షేమకరములు అని యడుగవద్దు; ఈ ప్రశ్నవేయుట జ్ఞానయుక్తము కాదు

prasaMgi 7:10 ee dinamulakaMTe munupaTi dinamulu aela kshaemakaramulu ani yaDugavaddu; ee praSnavaeyuTa j~naanayuktamu kaadu

ప్రసంగి 7:11 జ్ఞానము స్వాస్థ్యమంత యుపయోగము; సూర్యుని క్రింద బ్రదుకువారికి అది లాభకరము.

prasaMgi 7:11 j~naanamu svaasthyamaMta yupayOgamu; sooryuni kriMda bradukuvaariki adi laabhakaramu.

ప్రసంగి 7:12 జ్ఞానము ఆశ్రయాస్పదము, ద్రవ్యము ఆశ్రయాస్పదము; అయితే జ్ఞానము దాని పొందిన వారి ప్రాణమును రక్షించును; ఇదే జ్ఞానమువలన కలుగు లాభము.

prasaMgi 7:12 j~naanamu aaSrayaaspadamu, dravyamu aaSrayaaspadamu; ayitae j~naanamu daani poMdina vaari praaNamunu rakshiMchunu; idae j~naanamuvalana kalugu laabhamu.

ప్రసంగి 7:13 దేవుని క్రియలను ధ్యానించుము; ఆయన వంకరగా చేసినదానిని ఎవడు చక్కపరచును?

prasaMgi 7:13 daevuni kriyalanu dhyaaniMchumu; aayana vaMkaragaa chaesinadaanini evaDu chakkaparachunu?

ప్రసంగి 7:14 సుఖదినమునందు సుఖముగా ఉండుము, ఆపద్దినమునందు యోచించుము; తాము చనిపోయిన తరువాత జరుగుదానిని నరులు తెలిసికొనకుండునట్లు దేవుడు సుఖదుఃఖములను జతపరచియున్నాడు.

prasaMgi 7:14 sukhadinamunaMdu sukhamugaa uMDumu, aapaddinamunaMdu yOchiMchumu; taamu chanipOyina taruvaata

jarugudaanini narulu telisikonakuMDunaTlu daevuDu sukhadu@hkhamulanu jataparachiyunnaaDu.

ప్రసంగి 7:15 నా వ్యర్థసంచారముల కాలములో నేను వీటినన్నిటిని చూచితిని; నీతి ననుసరించి నశించిన నీతిమంతులు కలరు. దుర్మార్గులై యుండియు చిరాయువులైన దుష్టులును కలరు.

prasaMgi 7:15 naa vyarthasaMchaaramula kaalamulO naenu veeTinanniTini choochitini; neeti nanusariMchi naSiMchina neetimaMtulu kalaru. durmaargulai yuMDiyu chiraayuvulaina dushTulunu kalaru.

ప్రసంగి 7:16 అధికముగా నీతిమంతుడవై యుండకుము; అధికముగా జ్ఞానివి కాకుము; నిన్ను నీవేల నాశనము చేసికొందువు?

prasaMgi 7:16 adhikamugaa neetimaMtuDavai yuMDakumu; adhikamugaa j~naanivi kaakumu; ninnu neevaela naaSanamu chaesikoMduvu?

ప్రసంగి 7:17 అధికముగా దుర్మార్గపు పనులు చేయకుము, బుద్ధిహీనముగా తిరుగవద్దు; నీ కాలమునకు ముందుగా నీ వేల చనిపోదువు?

prasaMgi 7:17 adhikamugaa durmaargapu panulu chaeyakumu, buddhiheenamugaa tirugavaddu; nee kaalamunaku muMdugaa nee vaela chanipOduvu?

ప్రసంగి 7:18 నీవు దీని పట్టుకొనియుండుటయు దానిని చేయి విడువకుండుటయు మేలు; దేవునియందు భయభక్తులు గలవాడు వాటినన్నిటిని కొనసాగించును.

prasaMgi 7:18 neevu deeni paTTukoniyuMDuTayu daanini chaeyi viDuvakuMDuTayu maelu; daevuniyaMdu bhayabhaktulu galavaaDu vaaTinanniTini konasaagiMchunu.

ప్రసంగి 7:19 పట్టణమందుండు పదిమంది అధికారులకంటె జ్ఞానము గలవానికి జ్ఞానమే యెక్కువైన ఆధారము.

prasaMgi 7:19 paTTaNamaMduMDu padimaMdi adhikaarulakaMTe j~naanamu galavaaniki j~naanamae yekkuvaina aadhaaramu.

ప్రసంగి 7:20 పాపము చేయక మేలు చేయుచుండు నీతిమంతుడు భూమిమీద ఒకడైనను లేడు.

prasaMgi 7:20 paapamu chaeyaka maelu chaeyuchuMDu neetimaMtuDu bhoomimeeda okaDainanu laeDu.

ప్రసంగి 7:21 నీ పనివాడు నిన్ను శపించుట నీకు వినబడకుండునట్లు చెప్పుడు మాటలు లక్ష్యపెట్టకుము.

prasaMgi 7:21 nee panivaaDu ninnu SapiMchuTa neeku vinabaDakuMDunaTlu cheppuDu maaTalu lakshyapeTTakumu.

ప్రసంగి 7:22 నీవును అనేకమారులు ఇతరులను శపించితివని నీకే తెలిసియున్నది గదా.

prasaMgi 7:22 neevunu anaekamaarulu itarulanu SapiMchitivani neekae telisiyunnadi gadaa.

ప్రసంగి 7:23 ఇది అంతయు జ్ఞానముచేత నేను శోధించి చూచితిని, జ్ఞానాభ్యాసము చేసికొందునని నేననుకొంటిని గాని అది నాకు దూరమాయెను.

prasaMgi 7:23 idi aMtayu j~naanamuchaeta naenu SOdhiMchi choochitini, j~naanaabhyaasamu chaesikoMdunani naenanukoMTini gaani adi naaku dooramaayenu.

ప్రసంగి 7:24 సత్యమైనది దూరముగాను బహు లోతుగాను ఉన్నది, దాని పరిశీలన చేయగలవాడెవడు

prasaMgi 7:24 satyamainadi dooramugaanu bahu lOtugaanu unnadi, daani pariSeelana chaeyagalavaaDevaDu

ప్రసంగి 7:25 వివేచించుటకును పరిశోధించుటకును, జ్ఞానాభ్యాసము చేయుటకై సంగతులయొక్క హేతువులను తెలిసికొనుటకును, భక్తిహీనత బుద్ధిహీనత అనియు బుద్ధిహీనత వెఱ్ఱితనమనియు గ్రహించుటకును, రూఢి చేసికొని నా మనస్సు నిలిపితిని.

prasaMgi 7:25 vivaechiMchuTakunu pariSOdhiMchuTakunu, j~naanaabhyaasamu chaeyuTakai saMgatulayokka haetuvulanu telisikonuTakunu, bhaktiheenata buddhiheenata aniyu buddhiheenata ve~r~ritanamaniyu grahiMchuTakunu, rooDhi chaesikoni naa manassu nilipitini.

ప్రసంగి 7:26 మరణముకంటె ఎక్కువ దుఃఖము కలిగించునది ఒకటి నాకు కనబడెను; అది వలల వంటిదై, ఉరులవంటి మనస్సును బంధకములవంటి చేతులును కలిగిన స్త్రీ; దేవుని దృష్టికి మంచివారైనవారు దానిని తప్పించుకొందురు గాని పాపాత్ములు దానివలన పట్టబడుదురు.

prasaMgi 7:26 maraNamukaMTe ekkuva du@hkhamu kaligiMchunadi okaTi naaku kanabaDenu; adi valala vaMTidai, urulavaMTi manassunu baMdhakamulavaMTi chaetulunu kaligina stree; daevuni dRshTiki maMchivaarainavaaru daanini tappiMchukoMduru gaani paapaatmulu daanivalana paTTabaDuduru.

ప్రసంగి 7:27 సంగతుల హేతువు ఏమైనది కనుగొనుటకై నేను ఆ యా కార్యములను తరచి చూడగా ఇది నాకు కనబడెనని ప్రసంగినైన నేను చెప్పుచున్నాను; అయితే నేను తరచి చూచినను నాకు కనబడనిది ఒకటియున్నది.

prasaMgi 7:27 saMgatula haetuvu aemainadi kanugonuTakai naenu aa yaa kaaryamulanu tarachi chooDagaa idi naaku kanabaDenani prasaMginaina naenu cheppuchunnaanu; ayitae naenu tarachi choochinanu naaku kanabaDanidi okaTiyunnadi.

ప్రసంగి 7:28 అదేదనగా వెయ్యి మంది పురుషులలో నేనొకని చూచితిని గాని అంతమంది స్త్రీలలో ఒకతెను చూడలేదు.

prasaMgi 7:28 adaedanagaa veyyi maMdi purushulalO naenokani choochitini gaani aMtamaMdi streelalO okatenu chooDalaedu.

ప్రసంగి 7:29 ఇది యొకటిమాత్రము నేను కనుగొంటిని, ఏమనగా దేవుడు నరులను యథార్థవంతులనుగా పుట్టించెను గాని వారు వివిధమైన తంత్రములు కల్పించుకొనియున్నారు.

prasaMgi 7:29 idi yokaTimaatramu naenu kanugoMTini, aemanagaa daevuDu narulanu yathaarthavaMtulanugaa puTTiMchenu gaani vaaru vividhamaina taMtramulu kalpiMchukoniyunnaaru.

BIBLE Nestam

Disciples of JESUS

prasaMgi

adhyaayamu 8

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 8:1 జ్ఞానులతో సములైనవారెవరు? జరుగువాటి భావమును ఎరిగినవారెవరు? మనుష్యుల జ్ఞానము వారి ముఖమునకు తేజస్సునిచ్చును, దానివలన వారి మోటుతనము మార్చబడును.

prasaMgi 8:1 j~naanulatO samulainavaarevaru? jaruguvaaTi bhaavamunu eriginavaarevaru? manushyula j~naanamu vaari mukhamunaku taejassunichchunu, daanivalana vaari mOTutanamu maarchabaDunu.

ప్రసంగి 8:2 నీవు దేవునికి ఒట్టుపెట్టుకొంటివని జ్ఞాపకము చేసికొని రాజుల కట్టడకు లోబడుమని నేను చెప్పుచున్నాను.

prasaMgi 8:2 neevu daevuniki oTTupeTTukoMTivani j~naapakamu chaesikoni raajula kaTTaDaku lObaDumani naenu cheppuchunnaanu.

ప్రసంగి 8:3 రాజుల సముఖమునుండి అనాలోచనగా వెళ్లకుము; వారు తాము కోరినదెల్ల నెరవేర్చుదురు గనుక దుష్కార్యములో పాలుపుచ్చుకొనకుము.

prasaMgi 8:3 raajula samukhamunuMDi anaalOchanagaa veLlakumu; vaaru taamu kOrinadella neravaerchuduru ganuka dushkaaryamulO paalupuchchukonakumu.

ప్రసంగి 8:4 రాజుల ఆజ్ఞ అధికారము గలది, నీవు చేయు పని ఏమని రాజుతో చెప్పగలవాడెవడు?

prasaMgi 8:4 raajula aaj~na adhikaaramu galadi, neevu chaeyu pani aemani raajutO cheppagalavaaDevaDu?

ప్రసంగి 8:5 ధర్మము నాచరించువారికి కీడేమియు సంభవింపదు; సమయము వచ్చుననియు న్యాయము జరుగుననియు జ్ఞానులు మనస్సున తెలిసికొందురు.

prasaMgi 8:5 dharmamu naachariMchuvaariki keeDaemiyu saMbhaviMpadu; samayamu vachchunaniyu nyaayamu jarugunaniyu j~naanulu manassuna telisikoMduru.

ప్రసంగి 8:6 ప్రతి సంగతిని విమర్శించు సమయమును ఏర్పడియున్నది; లేనియెడల మనుష్యులుచేయు కీడు బహు భారమగును.

prasaMgi 8:6 prati saMgatini vimarSiMchu samayamunu aerpaDiyunnadi; laeniyeDala manushyuluchaeyu keeDu bahu bhaaramagunu.

ప్రసంగి 8:7 సంభవింపబోవునది నరులకు తెలియదు; అది ఏలాగు సంభవించునో వారికి తెలియజేయువారెవరు?

prasaMgi 8:7 saMbhaviMpabOvunadi narulaku teliyadu; adi aelaagu saMbhaviMchunO vaariki teliyajaeyuvaarevaru?

ప్రసంగి 8:8 గాలి విసరకుండ చేయుటకు గాలిమీద ఎవరికిని అధికారములేదు; మరణదినము ఎవరికిని వశముకాదు. ఈ యుద్ధమందు విడుదల దొరకదు; దౌష్ట్యము దాని ననుసరించువారిని తప్పింపదు.

prasaMgi 8:8 gaali visarakuMDa chaeyuTaku gaalimeeda evarikini adhikaaramulaedu; maraNadinamu evarikini vaSamukaadu. ee yuddhamaMdu viDudala dorakadu; daushTyamu daani nanusariMchuvaarini tappiMpadu.

ప్రసంగి 8:9 సూర్యుని క్రింద జరుగు ప్రతి పనినిగూర్చి నేను మనస్సిచ్చి యోచన చేయుచుండగా ఇదంతయు నాకు తెలిసెను. మరియు ఒకడు మరియొకనిపైన అధికారియై తనకు హాని తెచ్చుకొనుట కలదు.

prasaMgi 8:9 sooryuni kriMda jarugu prati paninigoorchi naenu manassichchi yOchana chaeyuchuMDagaa idaMtayu naaku telisenu. mariyu okaDu mariyokanipaina adhikaariyai tanaku haani techchukonuTa kaladu.

ప్రసంగి 8:10 మరియు దుష్టులు క్రమముగా పాతిపెట్టబడి విశ్రాంతి నొందుటయు, న్యాయముగా నడుచుకొన్నవారు పరిశుద్ధ స్థలమునకు దూరముగా కొనిపోబడి పట్టణస్థులవలన మరువ బడి యుండుటయు నేను చూచితిని; ఇదియు వ్యర్థమే.

prasaMgi 8:10 mariyu dushTulu kramamugaa paatipeTTabaDi viSraaMti noMduTayu, nyaayamugaa naDuchukonnavaaru pariSuddha sthalamunaku dooramugaa konipObaDi paTTaNasthulavalana maruva baDi yuMDuTayu naenu choochitini; idiyu vyarthamae.

ప్రసంగి 8:11 దుష్క్రియకు తగిన శిక్ష శీఘ్రముగా కలుగకపోవుటచూచి మనుష్యులు భయమువిడిచి హృదయపూర్వకముగా దుష్క్రియలు చేయుదురు.

prasaMgi 8:11 dush^kriyaku tagina Siksha Seeghramugaa kalugakapOvuTachoochi manushyulu bhayamuviDichi hRdayapoorvakamugaa dush^kriyalu chaeyuduru.

ప్రసంగి 8:12 పాపాత్ములు నూరు మారులు దుష్కార్యముచేసి దీర్ఘాయుష్మంతులైనను దేవునియందు భయభక్తులు కలిగి ఆయన సన్నిధికి భయపడువారు క్షేమముగా నుందురనియు,

prasaMgi 8:12 paapaatmulu nooru maarulu dushkaaryamuchaesi deerghaayushmaMtulainanu daevuniyaMdu bhayabhaktulu kaligi aayana sannidhiki bhayapaDuvaaru kshaemamugaa nuMduraniyu,

ప్రసంగి 8:13 భక్తిహీనులు దేవుని సన్నిధిని భయపడరు గనుక వారికి క్షేమము కలుగదనియు, వారు నీడవంటి దీర్ఘాయువును పొందకపోవుదురనియు నేనెరుగుదును.

prasaMgi 8:13 bhaktiheenulu daevuni sannidhini bhayapaDaru ganuka vaariki kshaemamu kalugadaniyu, vaaru neeDavaMTi deerghaayuvunu poMdakapOvuduraniyu naenerugudunu.

ప్రసంగి 8:14 వ్యర్థమైనది మరియొకటి సూర్యునిక్రింద జరుగుచున్నది, అదేమనగా భక్తిహీనులకు జరిగినట్లుగా నీతిమంతులలో కొందరికి జరుగుచున్నది; నీతిమంతులకు జరిగినట్లుగా భక్తిహీనులలో కొందరికి జరుగుచున్నది; ఇదియును వ్యర్థమే అని నేననుకొంటిని.

prasaMgi 8:14 vyarthamainadi mariyokaTi sooryunikriMda jaruguchunnadi, adaemanagaa bhaktiheenulaku jariginaTlugaa neetimaMtulalO koMdariki jaruguchunnadi; neetimaMtulaku jariginaTlugaa bhaktiheenulalO koMdariki jaruguchunnadi; idiyunu vyarthamae ani naenanukoMTini.

ప్రసంగి 8:15 అన్నపానములు పుచ్చుకొని సంతోషించుటకంటె మనుష్యులకు లాభకరమైనదొకటియు లేదు గనుక నేను సంతోషమును పొగడితిని; బ్రదికి కష్టపడవలెనని దేవుడు వారికి నియమించిన కాలమంతయు ఇదియే వారికి తోడుగానున్నది.

prasaMgi 8:15 annapaanamulu puchchukoni saMtOshiMchuTakaMTe manushyulaku laabhakaramainadokaTiyu laedu ganuka naenu saMtOshamunu pogaDitini; bradiki kashTapaDavalenani daevuDu vaariki niyamiMchina kaalamaMtayu idiyae vaariki tODugaanunnadi.

ప్రసంగి 8:16 జ్ఞానాభ్యాసము చేయుటకును దివారాత్రులు కన్నులు నిద్ర కానకుండ మనుష్యులు జరిగించు వ్యాపారములను చూచుటకును నా మనస్సు నేను నిలుపగా

prasaMgi 8:16 j~naanaabhyaasamu chaeyuTakunu divaaraatrulu kannulu nidra kaanakuMDa manushyulu jarigiMchu vyaapaaramulanu choochuTakunu naa manassu naenu nilupagaa

ప్రసంగి 8:17 దేవుడు జరిగించునదంతయు నేను కనుగొంటిని; మరియు సూర్యుని క్రింద జరుగు క్రియలు మనుష్యులు కనుగొనలేరనియు, కనుగొనవలెనని మనుష్యులు ఎంత ప్రయత్నించినను వారు కనుగొనుట లేదనియు, దాని తెలిసికొనవలెనని జ్ఞానులు పూనుకొనినను వారైన కనుగొనజాలరనియు నేను తెలిసికొంటిని.

prasaMgi 8:17 daevuDu jarigiMchunadaMtayu naenu kanugoMTini; mariyu sooryuni kriMda jarugu kriyalu manushyulu kanugonalaeraniyu, kanugonavalenani manushyulu eMta prayatniMchinanu vaaru kanugonuTa laedaniyu, daani telisikonavalenani j~naanulu poonukoninanu vaaraina kanugonajaalaraniyu naenu telisikoMTini.

BIBLE Nestam

Disciples of JESUS

prasaMgi

adhyaayamu 9

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 9:1 నీతిమంతులును జ్ఞానులును వారి క్రియలును దేవుని వశమను సంగతిని, స్నేహము చేయుటయైనను ద్వేషించుటయైనను మనుష్యుల వశమున లేదను సంగతిని, అదియంతయు వారివలన కాదను సంగతిని పూర్తిగా పరిశీలన చేయుటకై నా మనస్సు నిలిపి నిదానింప బూనుకొంటిని.

prasaMgi 9:1 neetimaMtulunu j~naanulunu vaari kriyalunu daevuni vaSamanu saMgatini, snaehamu chaeyuTayainanu dvaeshiMchuTayainanu manushyula vaSamuna laedanu saMgatini, adiyaMtayu vaarivalana kaadanu saMgatini poortigaa pariSeelana chaeyuTakai naa manassu nilipi nidaaniMpa boonukoMTini.

ప్రసంగి 9:2 సంభవించునవి అన్నియు అందరికిని ఏకరీతిగానే సంభవించును; నీతిమంతులకును దుష్టులకును, మంచివారికిని పవిత్రులకును అపవిత్రులకును బలులర్పించువారికిని బలులనర్పింపని వారికిని గతియొక్కటే; మంచివారికేలాగుననో పాపాత్ములకును ఆలాగుననే తటస్థించును; ఒట్టుపెట్టుకొను వారికేలాగుననో ఒట్టుకు భయపడువారికిని ఆలాగుననే జరుగును.

prasaMgi 9:2 saMbhaviMchunavi anniyu aMdarikini aekareetigaanae saMbhaviMchunu; neetimaMtulakunu dushTulakunu, maMchivaarikini pavitrulakunu apavitrulakunu balularpiMchuvaarikini balulanarpiMpani vaarikini gatiyokkaTae; maMchivaarikaelaagunanO paapaatmulakunu aalaagunanae taTasthiMchunu; oTTupeTTukonu vaarikaelaagunanO oTTuku bhayapaDuvaarikini aalaagunanae jarugunu.

ప్రసంగి 9:3 అందరికిని ఒక్కటే గతి సంభవించును, సూర్యునిక్రింద జరుగువాటన్నిటిలో ఇది బహు దుఃఖకరము, మరియు నరుల హృదయము చెడుతనముతో నిండియున్నది, వారు బ్రదుకుకాలమంతయు వారి హృదయమందు వెఱ్ఱితనముండును, తరువాత వారు మృతులయొద్దకు పోవుదురు ఇదియును దుఃఖకరము.

prasaMgi 9:3 aMdarikini okkaTae gati saMbhaviMchunu, sooryunikriMda jaruguvaaTanniTilO idi bahu du@hkhakaramu, mariyu narula hRdayamu cheDutanamutO niMDiyunnadi, vaaru bradukukaalamaMtayu vaari hRdayamaMdu ve~r~ritanamuMDunu, taruvaata vaaru mRtulayoddaku pOvuduru idiyunu du@hkhakaramu.

ప్రసంగి 9:4 బ్రదికియుండువారితో కలిసిమెలిసి యున్నవారికి ఆశ కలదు; చచ్చిన సింహముకంటె బ్రదికియున్న కుక్క మేలు గదా.

prasaMgi 9:4 bradikiyuMDuvaaritO kalisimelisi yunnavaariki aaSa kaladu; chachchina siMhamukaMTe bradikiyunna kukka maelu gadaa.

ప్రసంగి 9:5 బ్రదికియుండువారు తాము చత్తురని ఎరుగుదురు. అయితే చచ్చినవారు ఏమియు ఎరుగరు; వారిపేరు మరువబడియున్నది, వారికిక ఏ లాభమును కలుగదు.

prasaMgi 9:5 bradikiyuMDuvaaru taamu chatturani eruguduru. ayitae chachchinavaaru aemiyu erugaru; vaaripaeru maruvabaDiyunnadi, vaarikika ae laabhamunu kalugadu.

ప్రసంగి 9:6 వారిక ప్రేమింపరు, పగ పెట్టుకొనరు, అసూయపడరు, సూర్యుని క్రింద జరుగు వాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతు లేదు.

prasaMgi 9:6 vaarika praemiMparu, paga peTTukonaru, asooyapaDaru, sooryuni kriMda jarugu vaaTilO daeniyaMdunu vaarikika neppaTikini vaMtu laedu.

ప్రసంగి 9:7 నీవు పోయి సంతోషముగా నీ అన్నము తినుము, ఉల్లాసపు మనస్సుతో నీ ద్రాక్షారసము త్రాగుము; ఇదివరకే దేవుడు నీ క్రియలను అంగీకరించెను.

prasaMgi 9:7 neevu pOyi saMtOshamugaa nee annamu tinumu, ullaasapu manassutO nee draakshaarasamu traagumu; idivarakae daevuDu nee kriyalanu aMgeekariMchenu.

ప్రసంగి 9:8 ఎల్లప్పుడు తెల్లని వస్త్రములు ధరించుకొనుము, నీ తలకు నూనె తక్కువ చేయకుము.

prasaMgi 9:8 ellappuDu tellani vastramulu dhariMchukonumu, nee talaku noone takkuva chaeyakumu.

ప్రసంగి 9:9 దేవుడు నీకు దయచేసిన వ్యర్థమైన నీ ఆయుష్కాలమంతయు నీవు ప్రేమించు నీ భార్యతో సుఖించుము, నీ వ్యర్థమైన ఆయుష్కాలమంతయు సుఖించుము, ఈ బ్రదుకునందు నీవు కష్టపడి చేసికొనినదాని యంతటికి అదే నీకు కలుగు భాగము.

prasaMgi 9:9 daevuDu neeku dayachaesina vyarthamaina nee aayushkaalamaMtayu neevu praemiMchu nee bhaaryatO sukhiMchumu, nee vyarthamaina aayushkaalamaMtayu sukhiMchumu, ee bradukunaMdu neevu kashTapaDi chaesikoninadaani yaMtaTiki adae neeku kalugu bhaagamu.

ప్రసంగి 9:10 చేయుటకు నీచేతికి వచ్చిన యే పనినైనను నీ శక్తిలోపము లేకుండ చేయుము; నీవు పోవు పాతాళమునందు పనియైనను ఉపాయమైనను తెలివియైనను జ్ఞానమైనను లేదు.

prasaMgi 9:10 chaeyuTaku neechaetiki vachchina yae paninainanu nee SaktilOpamu laekuMDa chaeyumu; neevu pOvu paataaLamunaMdu paniyainanu upaayamainanu teliviyainanu j~naanamainanu laedu.

ప్రసంగి 9:11 మరియు నేను ఆలోచింపగా సూర్యునిక్రింద జరుగుచున్నది నాకు తెలియబడెను. వడిగలవారు పరుగులో గెలువరు; బలము గలవారు యుద్ధమునందు విజయమొందరు; జ్ఞానము గలవారికి అన్నము దొరకదు; బుద్ధిమంతులగుటవలన ఐశ్వర్యము కలుగదు; తెలివి గలవారికి అనుగ్రహము దొరకదు; ఇవియన్నియు అదృష్టవశముచేతనే కాలవశముచేతనే అందరికి కలుగుచున్నవి.

prasaMgi 9:11 mariyu naenu aalOchiMpagaa sooryunikriMda jaruguchunnadi naaku teliyabaDenu. vaDigalavaaru parugulO geluvaru; balamu galavaaru yuddhamunaMdu vijayamoMdaru; j~naanamu galavaariki annamu dorakadu; buddhimaMtulaguTavalana aiSvaryamu kalugadu; telivi galavaariki anugrahamu dorakadu; iviyanniyu adRshTavaSamuchaetanae kaalavaSamuchaetanae aMdariki kaluguchunnavi.

ప్రసంగి 9:12 తమకాలము ఎప్పుడు వచ్చునో నరులెరుగరు; చేపలు బాధకరమైన వలయందు చిక్కుబడునట్లు, పిట్టలు వలలో పట్టుబడునట్లు, అశుభకాలమున హఠాత్తుగా తమకు చేటు కలుగునప్పుడు వారును చిక్కుపడుదురు.

prasaMgi 9:12 tamakaalamu eppuDu vachchunO narulerugaru; chaepalu baadhakaramaina valayaMdu chikkubaDunaTlu, piTTalu valalO paTTubaDunaTlu, aSubhakaalamuna haThaattugaa tamaku chaeTu kalugunappuDu vaarunu chikkupaDuduru.

ప్రసంగి 9:13 మరియు నేను జరుగు దీనిని చూచి యిది జ్ఞానమని తలంచితిని, యిది నా దృష్టికి గొప్పదిగా కనబడెను.

prasaMgi 9:13 mariyu naenu jarugu deenini choochi yidi j~naanamani talaMchitini, yidi naa dRshTiki goppadigaa kanabaDenu.

ప్రసంగి 9:14 ఏమనగా ఒక చిన్న పట్టణముండెను, దానియందు కొద్దిమంది కాపురముండిరి; దానిమీదికి గొప్ప రాజు వచ్చి దాని ముట్టడివేసి దానియెదుట గొప్ప బురుజులు కట్టించెను;

prasaMgi 9:14 aemanagaa oka chinna paTTaNamuMDenu, daaniyaMdu koddimaMdi kaapuramuMDiri; daanimeediki goppa raaju vachchi daani muTTaDivaesi daaniyeduTa goppa burujulu kaTTiMchenu;

ప్రసంగి 9:15 అయితే అందులో జ్ఞానముగల యొక బీదవాడుండి తన జ్ఞానముచేత ఆ పట్టణమును రక్షించెను, అయినను ఎవరును ఆ బీదవానిని జ్ఞాపకముంచుకొనలేదు.

prasaMgi 9:15 ayitae aMdulO j~naanamugala yoka beedavaaDuMDi tana j~naanamuchaeta aa paTTaNamunu rakshiMchenu, ayinanu evarunu aa beedavaanini j~naapakamuMchukonalaedu.

ప్రసంగి 9:16 కాగా నేనిట్లనుకొంటిని-బలముకంటె జ్ఞానము శ్రేష్ఠమేగాని బీదవారి జ్ఞానము తృణీకరింపబడును, వారి మాటలు ఎవరును లక్ష్యము చేయరు.

prasaMgi 9:16 kaagaa naeniTlanukoMTini-balamukaMTe j~naanamu SraeshThamaegaani beedavaari j~naanamu tRNeekariMpabaDunu, vaari maaTalu evarunu lakshyamu chaeyaru.

ప్రసంగి 9:17 బుద్ధిహీనులలో ఏలువాని కేకలకంటె మెల్లగా వినబడిన జ్ఞానుల మాటలు శ్రేష్ఠములు.

prasaMgi 9:17 buddhiheenulalO aeluvaani kaekalakaMTe mellagaa vinabaDina j~naanula maaTalu SraeshThamulu.

ప్రసంగి 9:18 యుద్ధాయుధములకంటె జ్ఞానము శ్రేష్ఠము; ఒక పాపాత్ముడు అనేకమైన మంచి పనులను చెరుపును.

prasaMgi 9:18 yuddhaayudhamulakaMTe j~naanamu SraeshThamu; oka paapaatmuDu anaekamaina maMchi panulanu cherupunu.

prasaMgi

adhyaayamu 10

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 10:1 బుక్కావాని తైలములో చచ్చిన యీగలు పడుటచేత అది చెడువాసన కొట్టును; కొంచెము బుద్ధిహీనత ఙ్ఞానమును ఘనతను తేలగొట్టును. త్రాసులో ఉంచినయెడల

prasaMgi 10:1 bukkaavaani tailamulO chachchina yeegalu paDuTachaeta adi cheDuvaasana koTTunu; koMchemu buddhiheenata traasulO uMchinayeDala j~naanamunu ghanatanu taelagoTTunu.

ప్రసంగి 10:2 జ్ఞాని యొక్క హృదయము అతని కుడిచేతిని ఆడించును, బుద్ధిహీనుని హృదయము అతని ఎడమచేతిని ఆడించును.

prasaMgi 10:2 j~naani yokka hRdayamu atani kuDichaetini aaDiMchunu, buddhiheenuni hRdayamu atani eDamachaetini aaDiMchunu.

ప్రసంగి 10:3 బుద్ధిహీనుడు తన ప్రవర్తనను గూర్చి అధైర్యపడి తాను బుద్ధిహీనుడని అందరికి తెలియజేయును.

prasaMgi 10:3 buddhiheenuDu tana pravartananu goorchi adhairyapaDi taanu buddhiheenuDani aMdariki teliyajaeyunu.

ప్రసంగి 10:4 ఏలువాడు నీమీద కోపపడినయెడల నీ ఉద్యోగమునుండి నీవు తొలగిపోకుము; ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును.

prasaMgi 10:4 aeluvaaDu neemeeda kOpapaDinayeDala nee udyOgamunuMDi neevu tolagipOkumu; Orpu goppa drOhakaaryamulu jarugakuMDa chaeyunu.

ప్రసంగి 10:5 పొరపాటున అధిపతిచేత జరుగు దుష్కార్యమొకటి నేను చూచితిని

prasaMgi 10:5 porapaaTuna adhipatichaeta jarugu dushkaaryamokaTi naenu choochitini

ప్రసంగి 10:6 ఏమనగా బుద్ధిహీనులు గొప్ప ఉద్యోగములలో ఉంచబడుటయు ఘనులు క్రింద కూర్చుండుటయు

prasaMgi 10:6 aemanagaa buddhiheenulu goppa udyOgamulalO uMchabaDuTayu ghanulu kriMda koorchuMDuTayu

ప్రసంగి 10:7 పనివారు గుఱ్ఱములమీద కూర్చుండుటయు అధిపతులు సేవకులవలె నేలను నడుచుటయు నాకగపడెను.

prasaMgi 10:7 panivaaru gu~r~ramulameeda koorchuMDuTayu adhipatulu saevakulavale naelanu naDuchuTayu naakagapaDenu.

ప్రసంగి 10:8 గొయ్యి త్రవ్వువాడు దానిలో పడును; కంచె కొట్టువానిని పాము కరుచును.

prasaMgi 10:8 goyyi travvuvaaDu daanilO paDunu; kaMche koTTuvaanini paamu karuchunu.

ప్రసంగి 10:9 రాళ్లు దొర్లించువాడు వాటిచేత గాయమునొందును; చెట్లు నరుకువాడు దానివలన అపాయము తెచ్చుకొనును.

prasaMgi 10:9 raaLlu dorliMchuvaaDu vaaTichaeta gaayamunoMdunu; cheTlu narukuvaaDu daanivalana apaayamu techchukonunu.

ప్రసంగి 10:10 ఇనుప ఆయుధము మొద్దుగా ఉన్నప్పుడు దానిని పదును చేయనియెడల పనిలో ఎక్కువ బలము వినియోగింపవలెను; అయితే కార్యసిద్ధికి జ్ఞానమే ప్రధానము.

prasaMgi 10:10 inupa aayudhamu moddugaa unnappuDu daanini padunu chaeyaniyeDala panilO ekkuva balamu viniyOgiMpavalenu; ayitae kaaryasiddhiki j~naanamae pradhaanamu.

ప్రసంగి 10:11 మంత్రపు కట్టులేక పాము కరిచినయెడల మంత్రగానిచేత ఏమియు కాదు.

prasaMgi 10:11 maMtrapu kaTTulaeka paamu karichinayeDala maMtragaanichaeta aemiyu kaadu.

ప్రసంగి 10:12 జ్ఞానుని నోటిమాటలు ఇంపుగా ఉన్నవి, అయితే బుద్ధిహీనుని నోరు వానినే మింగివేయును.

prasaMgi 10:12 j~naanuni nOTimaaTalu iMpugaa unnavi, ayitae buddhiheenuni nOru vaaninae miMgivaeyunu.

ప్రసంగి 10:13 వాని నోటిమాటల ప్రారంభము బుద్ధిహీనత, వాని పలుకుల ముగింపు వెఱ్ఱితనము.

prasaMgi 10:13 vaani nOTimaaTala praaraMbhamu buddhiheenata, vaani palukula mugiMpu ve~r~ritanamu.

ప్రసంగి 10:14 కలుగబోవునది ఏదో మనుష్యులు ఎరుగకయుండినను బుద్ధిహీనులు విస్తారముగా మాటలాడుదురు; నరుడు చనిపోయిన తరువాత ఏమి జరుగునో యెవరు తెలియజేతురు?

prasaMgi 10:14 kalugabOvunadi aedO manushyulu erugakayuMDinanu buddhiheenulu vistaaramugaa maaTalaaDuduru; naruDu chanipOyina taruvaata aemi jarugunO yevaru teliyajaeturu?

ప్రసంగి 10:15 ఊరికి పోవు త్రోవ యెరుగనివారై బుద్ధిహీనులు తమ ప్రయాసచేత ఆయాసపడుదురు.

prasaMgi 10:15 ooriki pOvu trOva yeruganivaarai buddhiheenulu tama prayaasachaeta aayaasapaDuduru.

ప్రసంగి 10:16 దేశమా, దాసుడు నీకు రాజై యుండుటయు, ఉదయముననే భోజనమునకు కూర్చుండువారు నీకు అధిపతులై యుండుటయు నీకు అశుభము.

prasaMgi 10:16 daeSamaa, daasuDu neeku raajai yuMDuTayu, udayamunanae bhOjanamunaku koorchuMDuvaaru neeku adhipatulai yuMDuTayu neeku aSubhamu.

ప్రసంగి 10:17 దేశమా, నీ రాజు గొప్పయింటివాడై యుండుటయు నీ అధిపతులు మత్తులగుటకు కాక బలము నొందుటకై అనుకూల సమయమున భోజనమునకు కూర్చుండువారై యుండుటకు నీకు శుభము.

prasaMgi 10:17 daeSamaa, nee raaju goppayiMTivaaDai yuMDuTayu nee adhipatulu mattulaguTaku kaaka balamu noMduTakai anukoola samayamuna bhOjanamunaku koorchuMDuvaarai yuMDuTaku neeku Subhamu.

ప్రసంగి 10:18 సోమరితనముచేత ఇంటికప్పు దిగబడిపోవును, చేతుల బద్ధకముచేత ఇల్లు కురియును.

prasaMgi 10:18 sOmaritanamuchaeta iMTikappu digabaDipOvunu, chaetula baddhakamuchaeta illu kuriyunu.

ప్రసంగి 10:19 నవ్వులాటలు పుట్టించుటకై వారు విందు చేయుదురు, ద్రాక్షారసపానము వారి ప్రాణమునకు సంతోషకరము; ద్రవ్యము అన్నిటికి అక్కరకు వచ్చును.

prasaMgi 10:19 navvulaaTalu puTTiMchuTakai vaaru viMdu chaeyuduru, draakshaarasapaanamu vaari praaNamunaku saMtOshakaramu; dravyamu anniTiki akkaraku vachchunu.

ప్రసంగి 10:20 నీ మనస్సునందైనను రాజును శపింపవద్దు, నీ పడక గదిలోనైనను ఐశ్వర్యవంతులను శపింపవద్దు; ఏలయనగా ఆకాశప*లు సమాచారము కొనిపోవును, రెక్కలుగలది సంగతి తెలుపును.

prasaMgi 10:20 nee manassunaMdainanu raajunu SapiMpavaddu, nee paDaka gadilOnainanu aiSvaryavaMtulanu SapiMpavaddu; aelayanagaa aakaaSapakshulu samaachaaramu konipOvunu, rekkalugaladi saMgati telupunu.

BIBLE Nestam
Disciples of JESUS

prasaMgi

adhyaayamu 11

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 11:1 నీ ఆహారమును నీళ్లమీద వేయుము,చాలా దినములైన తరువాత అది నీకు కనబడును.

prasaMgi 11:1 nee aahaaramunu neeLlameeda vaeyumu,chaalaa dinamulaina taruvaata adi neeku kanabaDunu.

ప్రసంగి 11:2 ఏడుగురికిని ఎనమండుగురికిని భాగము పంచిపెట్టుము, భూమిమీద ఏమి కీడు జరుగునో నీవెరుగవు.

prasaMgi 11:2 aeDugurikini enamaMDugurikini bhaagamu paMchipeTTumu, bhoomimeeda aemi keeDu jarugunO neeverugavu.

ప్రసంగి 11:3 మేఘములు వర్షముతో నిండియుండగా అవి భూమిమీద దాని పోయును; మ్రాను దక్షిణముగా పడినను ఉత్తరముగా పడినను అది పడిన చోటనే యుండును.

prasaMgi 11:3 maeghamulu varshamutO niMDiyuMDagaa avi bhoomimeeda daani pOyunu; mraanu dakshiNamugaa paDinanu uttaramugaa paDinanu adi paDina chOTanae yuMDunu.

ప్రసంగి 11:4 గాలిని గురుతు పట్టువాడు విత్తడు, మేఘములను కనిపెట్టువాడు కోయడు.

prasaMgi 11:4 gaalini gurutu paTTuvaaDu vittaDu, maeghamulanu kanipeTTuvaaDu kOyaDu.

ప్రసంగి 11:5 చూలాలి గర్భమందు ఎముకలు ఏరీతిగా ఎదుగునది నీకు తెలియదు, గాలి యే త్రోవను వచ్చునో నీవెరుగవు, ఆలాగునే సమస్తమును జరిగించు దేవుని క్రియలను నీవెరుగవు.

prasaMgi 11:5 choolaali garbamaMdu emukalu aereetigaa edugunadi neeku teliyadu, gaali yae trOvanu vachchunO neeverugavu, aalaagunae samastamunu jarigiMchu daevuni kriyalanu neeverugavu.

ప్రసంగి 11:6 ఉదయమందు విత్తనమును విత్తుము, అస్తమయమందును నీ చేయి వెనుక తియ్యక విత్తుము, అది ఫలించునో యిది ఫలించునో లేక రెండును సరిసమానముగా ఎదుగునో నీవెరుగవు.

prasaMgi 11:6 udayamaMdu vittanamunu vittumu, astamayamaMdunu nee chaeyi venuka tiyyaka vittumu, adi phaliMchunO yidi phaliMchunO laeka reMDunu sarisamaanamugaa edugunO neeverugavu.

ప్రసంగి 11:7 వెలుగు మనోహరమైనది, సూర్యుని చూచుట కన్నులకింపుగా నున్నది.

prasaMgi 11:7 velugu manOharamainadi, sooryuni choochuTa kannulakiMpugaa nunnadi.

ప్రసంగి 11:8 ఒకడు చాలా సంవత్సరములు బ్రదికినయెడల చీకటిగల దినములు అనేకములు వచ్చునని యెరిగియుండి తాను బ్రదుకుదినములన్నియు సంతోషముగా ఉండవలెను, రాబోవునదంతయు వ్యర్థము.

prasaMgi 11:8 okaDu chaalaa saMvatsaramulu bradikinayeDala cheekaTigala dinamulu anaekamulu vachchunani yerigiyuMDi taanu bradukudinamulanniyu saMtOshamugaa uMDavalenu, raabOvunadaMtayu vyarthamu.

ప్రసంగి 11:9 యౌవనుడా, నీ యౌవనమందు సంతోషపడుము, నీ యౌవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరికచొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము; అయితే వీటన్నిటి నిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపకముంచుకొనుము;

prasaMgi 11:9 yauvanuDaa, nee yauvanamaMdu saMtOshapaDumu, nee yauvanakaalamaMdu nee hRdayamu saMtushTigaa uMDanimmu, nee kOrikachoppunanu nee dRshTiyokka yishTamu choppunanu pravartiMpumu; ayitae veeTanniTi nibaTTi daevuDu ninnu teerpulOniki techchunani j~naapakamuMchukonumu;

ప్రసంగి 11:10 లేతవయస్సును నడిప్రాయమును గతించిపోవునవి గనుక నీహృదయములోనుండి వ్యాకులమును తొలగించుకొనుము, నీ దేహమును చెరుపుదాని తొలగించుకొనుము.

prasaMgi 11:10 laetavayassunu naDipraayamunu gatiMchipOvunavi ganuka neehRdayamulOnuMDi vyaakulamunu tolagiMchukonumu, nee daehamunu cherupudaani tolagiMchukonumu.

BIBLE Nestam
Disciples of JESUS

prasaMgi

adhyaayamu 12

English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

ప్రసంగి 12:1 దుర్దినములు రాకముందే ఇప్పుడు వీటియందు నాకు సంతోషము లేదని నీవు చెప్పు సంవత్సరములు రాకముందే,

prasaMgi 12:1 durdinamulu raakamuMdae ippuDu veeTiyaMdu naaku saMtOshamu laedani neevu cheppu saMvatsaramulu raakamuMdae,

ప్రసంగి 12:2 తేజస్సునకును సూర్య చంద్ర నక్షత్రములకును చీకటి కమ్మకముందే, వాన వెలిసిన తరువాత మేఘములు మరల రాకముందే, నీ బాల్యదినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము.

prasaMgi 12:2 taejassunakunu soorya chaMdra nakshatramulakunu cheekaTi kammakamuMdae, vaana velisina taruvaata maeghamulu marala raakamuMdae, nee baalyadinamulaMdae nee sRshTikartanu smaraNaku techchukonumu.

ప్రసంగి 12:3 ఆ దినమున ఇంటి కావలివారు వణకుదురు బలిష్ఠులు వంగుదురు, విసరువారు కొద్దిమంది యగుటచేత పని చాలించుకొందురు, కిటికీలలోగుండ చూచువారు కానలేకయుందురు.

prasaMgi 12:3 aa dinamuna iMTi kaavalivaaru vaNakuduru balishThulu vaMguduru, visaruvaaru koddimaMdi yaguTachaeta pani chaaliMchukoMduru, kiTikeelalOguMDa choochuvaaru kaanalaekayuMduru.

ప్రసంగి 12:4 తిరుగటిరాళ్ల ధ్వని తగ్గిపోవును, వీధి తలుపులు మూయబడును, పిట్టయొక్క కూతకు ఒకడు లేచును; సంగీతమును చేయు స్త్రీలు, నాదము చేయువారందరును నిశ్చబ్దముగా ఉంచబడుదురు.

prasaMgi 12:4 tirugaTiraaLla dhvani taggipOvunu, veedhi talupulu mooyabaDunu, piTTayokka kootaku okaDu laechunu; saMgeetamunu chaeyu streelu, naadamu chaeyuvaaraMdarunu niSchabdamugaa uMchabaDuduru.

ప్రసంగి 12:5 ఎత్తు చోటులకు భయపడుదురు. మార్గములయందు భయంకరమైనవి కనబడును, బాదము వృక్షము పువ్వులు పూయును, మిడుత బరువుగా ఉండును, బుడ్డబుడుసరకాయ పగులును, ఏలయనగా ఒకడు తన నిత్యమైన ఉనికిపట్టునకు పోవుచున్నాడు. వాని నిమిత్తము ప్రలాపించువారు వీధులలో తిరుగుదురు.

prasaMgi 12:5 ettu chOTulaku bhayapaDuduru. maargamulayaMdu bhayaMkaramainavi kanabaDunu, baadamu vRkshamu puvvulu pooyunu,

miDuta baruvugaa uMDunu, buDDabuDusarakaaya pagulunu, aelayanagaa okaDu tana nityamaina unikipaTTunaku pOvuchunnaaDu. vaani nimittamu pralaapiMchuvaaru veedhulalO tiruguduru.

ప్రసంగి 12:6 వెండి త్రాడు విడిపోవును, బంగారు గిన్నె పగిలిపోవును, ధారయొద్ద కుండ పగిలిపోవును, బావియొద్ద చక్రము పడిపోవును.

prasaMgi 12:6 veMDi traaDu viDipOvunu, baMgaaru ginne pagilipOvunu, dhaarayodda kuMDa pagilipOvunu, baaviyodda chakramu paDipOvunu.

ప్రసంగి 12:7 మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవునియొద్దకు మరల పోవును.

prasaMgi 12:7 mannayinadi venukaTivalenae marala bhoomiki chaerunu, aatma daani dayachaesina daevuniyoddaku marala pOvunu.

ప్రసంగి 12:8 సమస్తము వ్యర్థమని ప్రసంగి చెప్పుచున్నాడు సమస్తము వ్యర్థము.

prasaMgi 12:8 samastamu vyarthamani prasaMgi cheppuchunnaaDu samastamu vyarthamu.

ప్రసంగి 12:9 ప్రసంగి జ్ఞానియై యుండెను అతడు జనులకు జ్ఞానము బోధించెను; అతడు ఆలోచించి సంగతులు పరిశీలించి అనేక సామెతలను అనుక్రమపరచెను.

prasaMgi 12:9 prasaMgi j~naaniyai yuMDenu ataDu janulaku j~naanamu bOdhiMchenu; ataDu aalOchiMchi saMgatulu pariSeeliMchi anaeka saametalanu anukramaparachenu.

ప్రసంగి 12:10 ప్రసంగి యింపైన మాటలు చెప్పుటకు పూనుకొనెను, సత్యమునుగూర్చిన మాటలు యథార్థభావముతో వ్రాయుటకు పూనుకొనెను.

prasaMgi 12:10 prasaMgi yiMpaina maaTalu cheppuTaku poonukonenu, satyamunugoorchina maaTalu yathaarthabhaavamutO vraayuTaku poonukonenu.

ప్రసంగి 12:11 జ్ఞానులు చెప్పు మాటలు ములుకోలలవలెను చక్కగా కూర్చబడి బిగగొట్టబడిన మేకులవలెను ఉన్నవి; అవి ఒక్క కాపరివలన అంగీకరింపబడినట్టున్నవి.

prasaMgi 12:11 j~naanulu cheppu maaTalu mulukOlalavalenu chakkagaa koorchabaDi bigagoTTabaDina maekulavalenu unnavi; avi okka kaaparivalana aMgeekariMpabaDinaTTunnavi.

ప్రసంగి 12:12 ఇదియు గాక నా కుమారుడా, హితోపదేశములు వినుము; పుస్తకములు అధికముగా రచింపబడును, దానికి అంతము లేదు; విస్తారముగా విద్యాభ్యాసము చేయుట దేహమునకు ఆయాసకరము.

prasaMgi 12:12 idiyu gaaka naa kumaaruDaa, hitOpadaeSamulu vinumu; pustakamulu adhikamugaa rachiMpabaDunu, daaniki aMtamu laedu; vistaaramugaa vidyaabhyaasamu chaeyuTa daehamunaku aayaasakaramu.

ప్రసంగి 12:13 ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే; దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి.

prasaMgi 12:13 idaMtayu vinina taruvaata taelina phalitaarthamidae; daevuniyaMdu bhayabhaktulu kaligiyuMDi aayana kaTTaDalananusariMchi naDuchuchuMDavalenu, maanavakOTiki idiyae vidhi.

ప్రసంగి 12:14 గూఢమైన ప్రతి యంశమునుగూర్చి దేవుడు విమర్శ చేయునప్పుడు ఆయన ప్రతిక్రియను అది మంచిదే గాని చెడ్డదే గాని, తీర్పులోనికి తెచ్చును.

prasaMgi 12:14 gooDhamaina prati yaMSamunugoorchi daevuDu vimarSa chaeyunappuDu aayana pratikriyanu adi maMchidae gaani cheDDadae gaani, teerpulOniki techchunu.